VISALAANDHRA VIJAYAWADA Phone No. 276

4 పేజీలు ఒక అణా రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

105778

సంపుటి 5 ★ విజయవాడ: సోమవారం సెప్టెంబరు 17, 1956 ★ సంచిక 208

శ్రీ కృష్ణమీనన్ లండన్ ప్రయాణం

కెయిరో చర్చల అనంతరం

లండన్, సెప్టెంబరు 16

కేంద్ర మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ [illegible] అధ్యక్షులు నాజర్‌తో [illegible] జరిపిన [illegible] లండన్ నగరం [illegible] [illegible] ప్రకటించారు.

సోవియట్ సౌహార్ద ప్రతినిధివర్గం

మికోయాన్ నాయకత్వాన పెకింగ్ నగరానికి రాక

లండన్, సెప్టెంబరు 16

చైనా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభలో పాల్గొనేందుకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ [illegible] ప్రతినిధివర్గం [illegible] పెకింగ్ [illegible] ప్రతినిధివర్గానికి [illegible] స్వాగతం [illegible].

సూయజ్‌పై యుద్ధం ప్రజ్వరిల్లితే రష్యా భద్రతకు భంగకరం

పశ్చిమ రాజ్యాల సైనిక సన్నాహాలను చూస్తూ ఊరుకోబోమని సోవియట్ ప్రభుత్వం హెచ్చరిక

‘సూయజ్ సమస్యా పరిష్కారం అసాధ్యంకాదు’

కెయిరోకు బయలుదేరుతూ ఢిల్లీలో శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

సూయజ్ కాలువను గురించిన ఏ సమస్యనైనా పరిష్కరించడం అసాధ్యంకాదని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కెయిరోకు బయలుదేరుతూ ఇక్కడ అన్నారు.

ఈ సమస్యపై యుద్ధానికి తలపడవలసిన అవసరంగాని లేదా అందుకు దారితీసే పరిస్థితులను తీసుకురావలసిన అవసరంగాని లేదని ఆయన అన్నారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని విదేశీయ విద్యార్థి సంఘంఆధ్వర్యాన జరిగిన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ కృష్ణమీనన్ పై విధంగా అన్నారు. ఒక గంటసేపు శ్రీ కృష్ణమీనన్ భారత విదేశాంగ విధానం [illegible] మాట్లాడారు. అయితే అందులో ఆయన సూయజ్ ప్రసక్తి తీసుకురాలేదు. ప్రశ్న లడగవలసిందిగా శ్రీ కృష్ణమీనన్ అన్న మీదట విద్యార్థులు "సూయజ్ కాలువ విషయంలో యుద్ధం సంభవిస్తుందా?" అని అడిగారు.

శ్రీ కృష్ణమీనన్ సమాధానం చెబుతూ తన ప్రసంగంలో ఉద్దేశపూర్వకంగానే సూయజ్ ప్రసక్తి తీసుకురాలేదని అన్నారు. "బయట నుండి చూసే ఎవరికైనా అనిపించే విధంగా నేడు సూయజ్ సమస్య యుద్ధప్రమాదగర్భితంగానే ఉందని చెప్పాలి అయితే దానిని రాకుండా చేయాలని మేమనవరతం కృషి చేస్తున్నాం" ఈ ప్రశ్నకు సమాధానం యివ్వడానికి నేను రాజకీయ జ్యోతిష్కుడను కాదుగదా అని నవ్వుతూ అన్నారు.

సూయజ్ సమస్యపై యుద్ధం రాకుండా చేయడానికి భారతదేశం చేస్తున్న కృషి ఏమిటి? అని విద్యార్థులొకరు ప్రశ్న అడిగారు. అందుకు కృష్ణమీనన్ ఇలా అన్నారు:

"ఈ సమస్యను రాయబారాలద్వారా పరిష్కరించాలని భారతదేశం ఎక్కడ వీలైతే అక్కడ చెబుతోంది. ఉభయ పక్షాలవారితోను భారతదేశం స్నేహసంబంధాలు కలిగి ఉండటం సంతోషించదగ్గ విషయం. అయితే మధ్యవర్తుల పాత్ర మాత్రం ఎప్పుడూ లేదు అ విధంగా మమ్మల్ని ఎవరూ అడగలేదు. మేము అందుకు పూనుకోలేదు. సూయజ్ సమస్య, పరిష్కారసాధ్యమని మాత్రం చెబుతూవచ్చాం. అందరిలాగే మేమూ మావంతు కృషి చేస్తూ వచ్చాము.

భారత ప్రజాసామాన్యమంతా, భారత విదేశాంగ విధానాన్ని బలపరుస్తున్నారు. సూయజ్ సమస్యవంటి దానిలో భారత ప్రజలను గురించి అనుమానించనవసరంలేదు. ఈ సమస్యపై పార్లమెంటులో చర్చ ఏర్పాటుచేస్తే, కొన్ని చోట్ల జరిగినట్టు ప్రభుత్వ విధానాన్ని ఖండించే వారెవరూ ఇక్కడ ఉండరు. ఆ భయం మాకు లేదు.

ప్రజలు ప్రభుత్వం వెనుక ఐక్యంగా నిలబడటం భారతదేశ భాగ్యవిశేషమని చెప్పాలి"

అంతిమంగా తన ప్రసంగంలో శ్రీ మీనన్ ఈ విధంగా అన్నారు:

"ఈ 'భూగోళం'పై అన్ని జాతుల ప్రజలు కలిసి నివసించక తప్పదు. అన్ని దేశాలు కలిసి జీవించాలంటే కనీసం ఒకరినొకరు [illegible] ఉండాలి. దీనికే సహజీవనం అని పిలుస్తున్నారు. జీవించాలని ప్రజలు కోరతారు కనుక సహజీవనం అవసరమైంది.

భారతదేశం తన జాతీయ జీవనంలో సహజీవన పాఠాన్ని నేర్చుకుంది భారతీయ ప్రతిభా విశేషం ఫలితంగా గత తరంనుంచి భారతదేశం ఒక ఐక్యజాతిగా తన్నుతాను రూపొందించుకున్నది. భారతదేశ ఆర్థికపురోభివృద్ధి దృష్ట్యాను, స్వాతంత్ర్యం యొక్క నిజమైన ఫలితాలను ప్రజల కందించటానికి వీలుగాను [illegible] దేశాలతో స్నేహ, సత్సంబంధాలను

(మిగతా 4 వ పేజీలో)

"యుద్ధప్రకటన సంఘం"

పశ్చిమ రాజ్యాలు ఏర్పాటు చేస్తున్న వాడకందార్ల సంఘంపై నాజర్ వ్యాఖ్య

కెయిరో, సెప్టెంబరు 15

"పశ్చిమ రాజ్యాలు ఏర్పాటు చేస్తున్న దానిని వాడకందార్ల సంఘం అని పిలవటంకన్నా యుద్ధ ప్రకటన సంఘం అని పిలవటం బాగుంటుందని" ఈజిప్టు అధ్యక్షులు నాజర్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

అధ్యక్షులు నాజర్ పి. టి. ఐ ప్రత్యేక విలేఖరికి యిచ్చిన యింటర్వ్యూలో పై విధంగా చెప్పారు.

సూయజ్ సమస్యను గురించి చర్చించేందుకు ప్రధాని నెహ్రూగారుగానీ, సింహళ ప్రధాని బండారనాయకేగానీ కెయిరో రానున్నారా అని ప్రశ్నించగా అలాంటి వర్తమానం తనకు చేరలేదని నాజర్ సమాధానమిచ్చారు.

సింహళంలోని భారత హైకమిషనర్ శ్రీ బి. ఎన్. చక్రవర్తిని విదేశాంగ [illegible] శాఖలో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యదర్శి పదవిలో నియమించారు.

వాడకందార్ల సంఘాన్ని ఏర్పర్చటం ఈజిప్టుపై దాడికి నాంది మాత్రమేనని స్పష్టీకరణ

లండన్, సెప్టెంబరు 15

పశ్చిమ ఆసియాలో శాంతికి ప్రమాదంవాటిల్లితే, రష్యా భద్రతకు ముప్పువస్తుంది కనుక, ఆ ప్రాంతంలోని పరిణామాలను చూస్తూ మిన్నకుండజాలమని సోవియట్ యూనియన్ ప్రభుత్వం నేడు పశ్చిమ రాజ్యాలను హెచ్చరిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది.

సోవియట్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను మాస్కో రేడియో నేడు ప్రసారంచేసింది. ఆ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

ఈజిప్టుపై సైనిక ముట్టడి జరిపితే, సూయజ్ కాలువ అపార నష్టానికి గురికావటం తథ్యం; అలాగే అనేక దేశాలలోని నూనె గనులు కూడా బాగా దెబ్బతింటాయి.

ఈజిప్టుకేసి సరిహద్దుల సమీపంలో పశ్చిమ రాజ్యాలు సాగిస్తున్న సైనిక సన్నాహాలను ప్రస్తావిస్తూ ఆ ప్రకటనలో ఇలా వివరించారు:

సూయజ్ సమస్య విషయంలో ఇతోధిక ఉద్రిక్తతకు ఆ సైనిక సన్నాహాలు దారితీశాయి. అంతేకాదు; అవి శాంతికి హానికరంగా కూడా దాపురిస్తున్నాయి.

కనుక సూయజ్ పరిస్థితిపై తన వైఖరిని మరొకసారి స్పష్టం చేయటం అవసరమని సోవియట్ ప్రభుత్వం భావిస్తోందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించవలసిన అవసరం ఎంతో వున్న సమయంలో, బ్రిటను, ఫ్రాన్సు దేశాలు ఈజిప్టుపై బలప్రయోగం చేస్తామంటూ యింకా బెదిరిస్తూనే వున్నాయి.

అమెరికా ప్రోద్బలంతో బ్రిటను, ఫ్రాన్సులు సాగిస్తున్న సైనిక సన్నాహాల లక్ష్యం ఈజిప్టుపై ఒత్తిడి తెచ్చి, లొంగదీసుకుటం తప్ప మరొకటికాదు. ఆ దేశాలు సాగిస్తున్న చర్యలు ఐ. రా. స సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా వున్నాయి.

అందువల్ల పశ్చిమరాజ్యాల ప్రవర్తనను చూస్తూ సోవియట్ యూనియన్ మిన్నకుండజాలదు. ఎందుకంటే పశ్చిమఆసియాలో శాంతికి ప్రమాదం వాటిల్లినట్లయితే, సోవియట్ భద్రతకు కూడా ముప్పు [illegible] సంభవిస్తుంది.

ప్రపంచ శాంతిని పరిరక్షించటం కోసం ఏర్పడిన ఐ. రా. స. సూయజ్ సమస్యలవల్ల ఉత్పన్నమైన పరిస్థితులను పరిశీలించాలనీ, ఈజిప్టుకు ప్రమాదకరంగా కొన్ని ఐ. రా. స. సభ్య దేశాలు సాగిస్తున్న సైనిక సన్నాహాలను పరిగణనలోకి తీసుకోవాలనీ సోవియట్ ప్రభుత్వం అభిప్రాయ పడుతోంది.

బ్రిటను, ఫ్రాన్సు, అమెరికా దేశాలు ఏర్పాటుచేయాలని చూస్తున్న వాడకందార్ల సంఘాన్ని గురించి ప్రస్తావించి, ఆ ప్రకటనలో ఇలా విమర్శించారు: సూయజ్ పరిస్థితులను మరింత విషమింప చేయాలన్న దురుద్దేశంతో పశ్చిమరాజ్యాలు ఆ పథకం ఎత్తాయి. ఆ పథకం అమలు జరిపితే, ఎటు తిరిగి ఘర్షణలు తప్పవు కనుక, వాటిని సాకుగా తీసుకొని ఈజిప్టుపై దాడి సాగించాలని పశ్చిమ రాజ్యాలు పన్నాగం పన్నాయి. అదీగాక, సూయజ్ కాలువ రవాణాను విచ్ఛిన్నం చేయడంకోసం బ్రిటను, ఫ్రాన్సులు తమ దేశస్థులైన నావికులను ఉపసంహరిస్తున్నాయి. వీటన్నిటిని చూస్తే, సూయజ్ కాలువనుఎలాగైనా సరే తమ హస్తగతం చేసుకోవాలని పశ్చిమ రాజ్యాలు తాపత్రయపడుతున్నట్లు స్పష్టమవుతోందని ఆ ప్రకటనలో నిశితంగా విమర్శించారు.

35 లక్షల రూపాయల ఖర్చుతో భోపాల్‌లో నిర్మించనున్న వైద్య కళాశాల భవనానికి పండిత పంత్ శనివారంనాడు శంకుస్థాపన చేశారు.

కోటానుకోట్ల జనానికి విముక్తి ప్రసాదించిన చైనా విప్లవం

కమ్యూనిస్టుపార్టీ మహాసభలో లిషావ్‌చీ ప్రతిపాదించిన కేంద్రకమిటీ వేదికలో వివరణ

పెకింగ్, సెప్టెంబరు 15

"అంతకు మునుపు అత్యంత శోచనీయమైన బానిస బ్రతుకు వెళ్ళబుచ్చుతున్న అనేక కోట్ల మంది చైనా జనాన్ని చైనా ప్రభుత్వం ఉద్ధరించి, వారికి గౌరవ ప్రదమైన జీవితం చేకూర్చి పెట్టింది. చైనాలో కనీ వినీ ఎరుగనంత సుస్థిరత నేడు నెలకొన్నది" అని చైనా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభలో కేంద్రకమిటీ నివేదికను ప్రవేశపెడుతూ లిషావ్‌చీ తెలియజేశారు.

ప్రపంచంలోని కమ్యూనిస్టుపార్టీ లన్నింటిలోకి పెద్దదైన చైనా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ నేడు పెకింగ్‌లో ప్రారంభమైంది. అధ్యక్షులు మావో సేటుంగ్ మహాసభను ప్రారంభిస్తూ, ప్రసంగించిన పిమ్మట, పార్టీ కేంద్రకమిటీ నివేదికను ప్రధాన కార్యదర్శి లిషావ్‌చీ ప్రవేశపెట్టారు. (మావో సేటుంగ్ ప్రసంగాన్ని వేరొకచోట ప్రకటిస్తున్నాం—సం.) కేంద్రకమిటీ నివేదికలో ఈ క్రింది ముఖ్యాంశాలున్నాయి:

"అంతకు మునుపు అత్యంత శోచనీయమైన బానిస బ్రతుకు వెళ్ళబుచ్చుతున్న అనేక కోట్ల మంది చైనా - ప్రజానీకాన్ని చైనా ప్రభుత్వం ఉద్ధరించి, వారికి గౌరవ ప్రదమైన జీవితం చేకూర్చి పెట్టింది. చైనాలో కనీవినీ ఎరుగనంతగా సుస్థిరత నేడు నెలకొన్నది.

"చైనాదేశంలో [illegible] న్యాయ శాస్త్రాలను రూపొందించి ఆరోగ్యకరమైన న్యాయశాస్త్ర వ్యవస్థను నెలకొల్పటం మన ప్రప్రథమ కర్తవ్యాలలో ఒకటి. అలాగే మన జాతీయ రక్షణ బలాలను పటిష్టపరచటం చేసుకోవడంలో ఏ మరపాటు ప్రదర్శించరాదు. ఎందుకంటే తైవాన్ దీవిని అన్యాయంగా ఆక్రమించుకొని కూర్చున్న అమెరికా సామ్రాజ్యవాదులు మన భద్రతకు ఏ క్షణంలోనైనా గొప్ప ముప్పును తెచ్చి పెట్టగలరు.

సమస్యలను సంప్రతింపుల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే చైనా వాంఛిస్తోంది. అయితే శాంతి సంప్రతింపులకు అవకాశం లేక పోయినప్పుడు, శాంతి సంప్రతింపులు విఫలమైనప్పుడు సాయుధ[illegible]

(మిగతా 4 వ పేజీలో)

వివిధ సాహితీ సంస్థల్ని ఐక్యంచేస్తూ అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు

స్థాపించడం అవసరమని తెలంగాణా రచయితల సంఘం ద్వితీయవార్షికోత్సవంలో ప్రసంగాలు

హైదరాబాద్, సెప్టెంబరు 16

"అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఒకటి ప్రజల ఉత్సాహముమీద ఆధారపడి రూపొందుట అత్యవసరం. అట్టి పరిషత్తుకు ప్రభుత్వం తప్పక సహాయం పడుతుందని నా విశ్వాసం" అంటూ ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న హైదరాబాద్‌లో తెలంగాణా రచయితల సంఘం ద్వితీయ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ ప్రసంగించారు. ఈ ఉత్సవాలకు శ్రీ కాళోజీనారాయణ రావుగారు అధ్యక్షత వహించారు.

తెలంగాణా రచయితల సంఘం 1951 లో ఏర్పడింది. ప్రథమ మహాసభ 1953 లో జరిగింది. ఇది రెండోది. ఈ సభలు మూడు రోజులు జరుగుతాయి. తెలంగాణా అంతటా వున్న వివిధ సంఘాలనుంచి మూడు వందలకుపైగా ప్రతినిధులు, ఆంధ్ర నుంచి ఆహ్వానితులు 20 మందీ, ప్రేక్షకులు నూరుమందీ సభకు వచ్చారు.

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, [illegible] గార్లు ఆహ్వానితులుగా సభకు విచ్చేశారు. [illegible] ప్రతినిధులుగా సభకు హాజరయ్యారు.

నేడు తెలంగాణా రచయితల సంఘం తరఫున కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికీ, ఉస్మానియా విశ్వవిద్యాలయాధ్యాపకులు శ్రీ బి. రామరాజుగారికీ సన్మానం జరిగింది.

ఉపరాష్ట్రపతి శ్రీ ఎస్. రాధాకృష్ణన్ మున్నగువారు శుభాకాంక్షలు తెలియజేశారు. సభను ప్రారంభిస్తూ శ్రీ గోపాలరెడ్డిగారిలా అన్నారు:

"కవిబ్రహ్మ [illegible] వారన్నట్లు రచనలేక, రాగములేక [illegible] కోకిల్లకేరదు. ఆ వృష్టి కావ్యక్రమాన్ని అటకట్టి, కవినోటికడ్డ భాష [illegible] రాజకీయ వ్యవస్థ [illegible] భాషకు [illegible] వాక్కు సృష్టికి [illegible], ఆ వాక్కు [illegible] సంస్థకు పూర్తిగా [illegible]. అట్టి వాతావరణంలో అప్పటి [illegible] తెలంగాణా భూమిని నేను స్వయంగా ఎరుగుదును.

"అట్టి క్లిష్ట పరిస్థితులలో కూడ ముందడుగు వేసిన [illegible] లేకపోలేదు. నిజానికి ఆంధ్ర [illegible] ప్రసరించినదీ సీమనుండియే. [illegible] ఆంధ్ర ప్రజా [illegible] మన కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో [illegible]. [illegible] విలసిల్లినది. ఇది ఏమి విపరీతము? కృష్ణదేవరాయలు రాయలసీమవాడు. రాజరాజు వేగినాటివాడు? వీరి సేవలకిక్కడ తావేల కలిగినది? ఆనాటి నాయకులు మహాంధ్రము నుపాసించిరి. తెలుగొక్కడు గాని రెండు కాదనిరి. విపరీత రాజకీయ వాతావరణములో [illegible] తెలంగాణము రావలసినంత పైకి రాలేదు. ఆ దీపములను దుండగీడు లార్పివేసిరి. ఆ యంధకారము నుండి వెలుగులోకి వచ్చిన తెలంగాణమున రచనా వ్యాసంగమును జరిపి ఇతోధిక కృషి సాగించి, సేవచేసిన

(మిగతా 2 వ పేజీలో)

"ఆసియా దేశాల నుంచి విదేశీ సైన్యాలు వెంటనే వైదొలగాలి"

నవంబరులో జరుగనున్న ఆసియా సోషలిస్టు మహాసభకు జపాన్ ప్రతినిధివర్గం తీర్మానం

టోకియో, సెప్టెంబరు 15

ఏ దేశమూ సైనిక కూటాలలో చేరరాదనీ, అణ్వస్త్రాలను నిషేధించాలనీ, ఆసియా దేశాలన్నిటినుంచీ విదేశ సైన్యాలు వెంటనే వైదొలగాలనీ కోరే తీర్మానాన్ని జపాను సోషలిస్టు పార్టీ నవంబరులో బొంబాయిలో జరగబోతున్న ఆసియా సోషలిస్టు మహాసభలో ప్రతిపాదించ బోతున్నది.

ప్రపంచ శాంతి పరిరక్షణకు పది సూత్రాలను జపాను సోషలిస్టు పార్టీ [illegible] తన తీర్మానంలో పేర్కొన్నది. ఆ పది సూత్రాలు ఇవి:

(1) ఐ. రా. స. సూత్రాలను, మానవ హక్కులను గౌరవించాలి. (2) అన్ని జాతుల స్వయం నిర్ణయాధికారాన్ని, జాతీయ స్వాతంత్ర్యాన్ని గౌరవించాలి; (3) ప్రతి జాతియొక్క ప్రాదేశిక సార్వభౌమాధికారాన్ని మన్నించాలి. (4) అన్ని దేశాల సరి సమానత్వాన్ని గుర్తించాలి; (5) ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోరాదు; (6) సైనిక కూటాలలో చేరరాదు; ఆసియా దేశాలన్నింటినుంచి విదేశ సైన్యాలు వైదొలగాలి. (7) అణ్వస్త్ర పాటవ పరీక్షలను, అణ్వస్త్రవినియోగాన్ని నిషేధించాలి. (8) అన్ని అంతర్జాతీయ వివాదాలను ఐ. రా. స. కు నివేదించటం ద్వారా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలి. (9) ఆసియా దేశాలన్నింటిలోను జీవన ప్రమాణం పెంపొందించేందుకు ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానాన్ని నెలకొల్పాలి. (10) మానవుని గౌరవం, స్వాతం[illegible] ప్రాతిపదిక పైని ప్రపంచ శాంతిని [illegible] పర్చాలి.

‘ఆఖరి నెత్తురుబొట్టు చిందే వరకు ఈజిప్టు పోరాటం సాగిస్తుంది’

◆◆◆

పశ్చిమ రాజ్యాలకు కర్నల్ నాజర్ హెచ్చరిక

కెయిరో, సెప్టెంబరు 15

"మా అభీష్టానికి వ్యతిరేకంగా ఈజిప్టులో అడుగుపెట్టే ఏ విదేశీయుడైనా ప్రాణాలతో బయటికి పోలేడు. క్రమబద్ధమైన యుద్ధాన్నేగాక, గెరిల్లా యుద్ధాన్నికూడా మనం సాగిస్తాం. ఎన్ని అవాంతరాలువచ్చినా మనం స్వాతంత్ర్యాన్ని రక్షించుకుంటాం" అని ఈజిప్టు అధ్యక్షుడు నాజర్ నేడు ప్రకటించారు.

[illegible] ఉద్యోగుల సభలో నాజర్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"బ్రిటన్, ఫ్రాన్సులు కత్తులు ఝళిపిస్తున్నవి. ఎట్టిపరిస్థితులలోనైనా సరే మన సర్వంసహాధికారాన్ని పరిరక్షించుకోడానికి దృఢ కృతనిశ్చయంతో వున్నామని, విదేశీ పెత్తనాన్ని, దురాక్రమణను జయప్రదంగా ఎదిరించిన ఈజిప్టు ప్రజలు తిరిగి నేడు ప్రకటిస్తున్నారు.

"మానవజాతి చరిత్రలో ఇది సంధి కాలం. దురాక్రమణకు, అంతర్జాతీయ దౌర్జన్యానికి, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా న్యాయం నిల [illegible] వస్తున్నది. [illegible] నిజస్వరూపాన్ని [illegible] కొన్ని దేశాలకు ఎదురొడ్డి నిలచి, [illegible] సర్వం సహాధికారాన్ని కాపాడుకోడానికి కృతనిశ్చయమై వున్నది.

"[illegible] సంకల్పంతో వ్యవహరిస్తే, [illegible] దేశాలుకూడా తమ స్వాతంత్ర్యాన్ని, ప్రతిష్ఠను కాపాడుకోగలవని ప్రపంచానికి చూపడానికి ఈజిప్టు నిశ్చయించింది.

"తమ కుట్రలతోనూ, బెదిరింపులతోనూ పెద్దరాజ్యాలు మనల్ని [illegible].

ఆఖరినెత్తురుబొట్టు చిందేవరకు పోరాడతాం

"మన ఆఖరి నెత్తురుబొట్టు చిందే వరకు మన హక్కుల్ని మనం రక్షించుకుంటాం. [illegible] మాటలను ఈజిప్టు [illegible], మానవ స్వేచ్ఛను గౌరవించే అన్ని దేశాల [illegible] ఉన్నాను.

"ఏ అట్లాంటిక్ ప్రణాళిక [illegible] పశ్చిమ రాజ్యాలు తయారుచేసి, ఆ [illegible] ఉల్లంఘించాయో, [illegible] సూత్రాల పేరిట మనం పోట్లాడుతున్నాం. ఆ సూత్రాలను మనం బలపరుస్తాం.

"ఈజిప్టు భూభాగంనుంచి ఆక్రమణ సేనలను తొలగించడంలో మనం జయం సాధించాం. ఈజిప్టు ఇకమీదటకూడా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను అనుభవించేట్లు మనం చూస్తాం.

"చిన్న దేశాలకు సహాయపడటం మన [illegible] పెద్ద దేశాలతో [illegible] ప్రయత్నించాం. కాని వాళ్ళు [illegible] మనం నిరాకరించినప్పుడు మనకు వ్యతిరేకమైనారు.

సామ్రాజ్యవాదుల వెన్నుపోటు

"ఈ దేశాలు అస్వాన్ డామ్ నిర్మాణానికి ధనం ఇస్తామన్నాయి. అలా అంటూనే, మన ఆర్థికవ్యవస్థ [illegible] ఆలోచించి సహాయం చేయడానికి నిరాకరించి వెన్నుపోటు పొడిచారు.

"అప్పుడు మనమేం చెయ్యాలి? మన సర్వం సహాధికారాన్ని వదులుకోవాలా?"

సూయజ్ సంఘం రాయబారాన్ని గురించి నాజర్ ప్రస్తావించి, ఈజిప్టు భూభాగంలో కొంత ప్రాంతాన్ని, సూయజ్ కాలువను [illegible] ధారపోయాలని

(మిగతా 4 వ పేజీలో)

1956 సెప్టెంబరు 17 సోమవారం
దుర్ముఖినామ సంవత్సర
భాద్రపద శుద్ధ
త్రయోదశి పూర్తి
ధనిష్ట తె.. 5-46

విశాలాంధ్ర
సోమవారం 17-9-56

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు

తెలంగాణా రచయితల సంఘ ద్వితీయ వార్షికోత్సవం శ్రీ కాళోజీ నారాయణరావుగారి అధ్యక్షతను 15 తేదీన హైద్రాబాద్‌లో ప్రారంభమయింది. ఆ సమావేశంలో ఉపన్యసించిన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు తెలుగు దేశానికంతటికీ కేంద్ర సాహిత్య పరిషత్తు వుండవలసిన అవసరాన్ని గురించి స్పష్ట పరచారు.

వివిధ రచయితల సంఘాలు తమ ప్రత్యేకతను వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూనే ఐక్య సాహిత్య సంస్థలో పాల్గొనవచ్చునని శ్రీ రామకృష్ణారావుగారు వివరించారు.

తెలంగాణా రచయితలసంఘ అధ్యక్షులు శ్రీ కాళోజీ నారాయణరావుగారు తమ సంఘం గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణాలో చేసిన సాహిత్య సేవను తెలియజేసి, అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిర్మాణానికి తెలంగాణా రచయితల సంఘం అన్నివిధాల సహకరించుతుందని నివేదించారు. కొలది రోజుల్లో ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు భాషకు మహత్తర భవిష్యత్తు వుంటుందని ఆశించారు.

తెలుగు దేశంలో వివిధ సాహిత్య సంస్థలు, రచయితల సంఘాలు ఏర్పడి భాషాసేవ చేస్తున్నాయి. కాని ఆయా సంస్థల కృషి కొన్ని ప్రాంతాలకు పరిమితమై వుండటమో లేక కొన్ని ప్రత్యేక ధ్యేయాలకు, లక్ష్యాలకు కృషిజేస్తూ వుండటమో జరుగుతోంది. అంతేగాక రచయితలకు, కవులకు సహాయం చేయగల ఆర్థిక స్తోమతగాని, రచనలను ప్రకటించగల తాహతుగాని వాటికి లేదు. రచయితలు, కవులు గ్రంథ ప్రచురణకు కేవలం వ్యాపారస్తులపై ఆధారపడవలసి వస్తూంది.

ఇట్టి పరిస్థితులలో అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును ఏర్పరచడం ఎంతైనా అవసరం. వేర్వేరు సంస్థల ద్వారా భాషాసేవ చేస్తున్న వారంతా అందులో సభ్యులుగా చేరి, తెలుగుదేశానికంతటికీ తెలుగు రచయితలందరికీ సమైక్య వేదికగా అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తును రూపొందించుకోవలసి వుంది.

ఇలాంటి సాహిత్య సంస్థలు విస్తృతంగా పనిచేయగలగాలంటే ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం తప్పని సరవుతుంది. అందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల తోడ్పాటు వుంటుందని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు తమ వుపన్యాసంలో చెప్పినందుకు సంతోషం.

తెలుగుభాషా సేవచేస్తున్న సంస్థలు, రచయితలూ ప్రజాస్వామ్య సూత్రాలను ప్రాతిపదికగా చేసుకుని అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు నిర్మాణానికి ఉద్యమిస్తారని ఆశిస్తున్నాం. తెలంగాణా రచయితల సంఘ ద్వితీయ వార్షికోత్సవం అందుకవసరమైన నిర్ణయం తీసుకుని ఆంధ్ర సాహితీ వికాసానికి దోహదమిస్తుందని విశ్వసిస్తున్నాం.

బొగ్గు ఉత్పత్తి హెచ్చింపుకు భారతప్రభుత్వ కృతనిశ్చయం

సలహాలిచ్చేందుకు రష్యన్ నిపుణులు వస్తున్నారని శ్రీ కె. సి. రెడ్డిగారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగంలో ఒక కోటీ 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని పెంచగలమని నేడు ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె సి రెడ్డి పత్రికాగోష్ఠి సమావేశంలో తెలియజేశారు.

"ప్రణాళికలో ఉదహరించినట్లు ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తిని పెంచలేదని కొందరిలో సందేహాలున్నాయి. కాని మేము వివరమైన కార్యక్రమం వేసుకొన్నాం. మేము తీసుకొన్న బాధ్యతను పూర్తిగా నెరవేర్చగలం" అని ఆయనన్నారు.

కొర్బా బొగ్గుగనులను అభివృద్ధి చేసేవిషయంలో ప్రభుత్వానికి సహాయం చేసేందుకుగాను వచ్చే మాసంలో రష్యన్ నిపుణుల బృంద మొకటి భారత దేశానికి రానున్నారనికూడా శ్రీ రెడ్డిగారు తెలియజేశారు.

కొర్బా బొగ్గుగనులు ప్రభుత్వ రంగంలో అభివృద్ధి చేయబడతాయి.

బొగ్గుగనుల త్రవ్వకం పథకాలను తయారుచేయడంలో ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకని మరొక సోవియట్ నిపుణుల బృందంకూడా త్వరలో రానున్నదని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రారంభించదలచిన మూడు ఎరువుల ఫ్యాక్టరీలుగాక భారత దేశంలో మరో రెండు ఫ్యాక్టరీలను స్థాపించవలసి వున్నదన్నారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆహారోత్పత్తిని నూటికి 30, 40 వంతుల వరకూ పెంచాలంటే మనకు అధికంగా ఎరువులు అవసరమవుతాయన్నారు.

ఇంకో రెండు మూడు సంవత్సరాల్లో మరొక నౌకానిర్మాణ కేంద్రాన్ని నిర్మించుకోవాలన్నారు.

విశాఖపట్టణంలో డ్రైడాక్ నిర్మాణానికిగాను ఒక బ్రిటిష్‌కంపెనీ తన నివేదికను భారత ప్రభుత్వానికి సమర్పించిన దన్నారు.

బెంగుళూరులోని హిందూస్తాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ ఉత్పత్తిని పెంచడానికి మరొక అయిదులక్షల రూపాయల పెట్టుబడిని పెడుతున్నామన్నారు. మూడు షిఫ్టుల పనితో ఉత్పత్తిని పెంచగలమన్నారు.

ఉత్తమ చరఖాను తయారుచేసిన వారికి ఒక లక్షరూపాయలు బహుమానం యిస్తామని మహాత్మాగాంధీ చేసిన వాగ్దానం మేరకు ప్రభుత్వం బహుమానం యివ్వదలచిందని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

నిర్వహణలో కార్మికులకు అవకాశం ఇచ్చేవిషయమై ప్రభుత్వం పరిశీలించుతున్నదన్నారు. మేనేజిమెంటులో కార్మికులకు స్థానం యివ్వడంవలన యుగోస్లావియా, తదితర యూరపియన్ దేశాల్లో కొంత అభివృద్ధిని సాధించగలిగారన్నారు.

రక్షణశాఖ పనివారి సమ్మె నిర్ణయం

పూనా, సెప్టెంబరు 15

రక్షణశాఖ కర్మాగారాలలో పనినుంచి తొలగించిన 6 వేల మంది పనివారికి ప్రభుత్వం మారు వుద్యోగాలు చూపనందుకు అసమ్మతి తెలుపుతూ, పౌర రక్షణశాఖ కర్మాగారోద్యోగుల సమాఖ్యకు సంబంధించిన సంఘాలన్నీ వెంటనే సమ్మె ప్రారంభించవలసిందిగా సమాఖ్య నేడు ఆదేశించింది.

అయితే, తమ నిబంధనావళిలోనూ, సంఘం గుర్తింపు షరతుల్లోనూ సమ్మె నోటీసు ఇవ్వడానికి అభ్యంతరాలు లేనట్లు ముందు ధృవపరచుకొని తరవాత నోటీసు నివ్వదలసిందని సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. జోషి ప్రకటించారు.

సమాఖ్య ప్రతినిధులు ఈనెల 25, 26 తేదీలలో రక్షణశాఖ అధికారులను కలుసుకొనేటందుకు ఏర్పాట్లు జరిగిన సమయంలో ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయించుకోవడం దురదృష్టకరమనీ, ఈ అదనపు పనివారికి వుద్యోగాలను చూపగల అవకాశాలు దొరకకపోవనీ ఆయన అన్నారు.

కిర్కీ, దేహూ రోడ్ లలోని రక్షణశాఖ కర్మాగారాలలో పనిచేస్తున్న 2500మందికి నేడు నోటీసులను ప్రభుత్వం జారీచేసింది. ఈ సమ్మెను నిర్వహించేటందుకై పూనాలో పౌర సంఘం ఏర్పడుతూంది.

సమ్మెకు తమ సహానుభూతులను పంపవలసిందిగా సమాఖ్య నేడు హిందూ మజ్దూర్ సభ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, ఇతర కార్మిక సంఘాలను తంతి ద్వారా అభ్యర్థించింది.

'విదేశీ నిపుణులను అతిగా రప్పించటం హానికరం'

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య హెచ్చరిక

బెంగుళూరు, సెప్టెంబరు 15

కొత్త ఉక్కు ఫ్యాక్టరీలను నడిపించడానికి విదేశ నిపుణులను పెద్ద యెత్తున రప్పించడం చాలా హానికరమని సుప్రసిద్ధ ఇంజనీరు, పారిశ్రామిక వేత్తఅయిన శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు నేడిక్కడ అఖిలభారత పారిశ్రామికోత్పత్తిదారుల సంఘసమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు. ఈవేళ ఆయన 96వ జన్మదినోత్సవం కూడా ఇక్కడ జరిగింది.

టాటా ఇనుము, ఉక్కు కంపెనీ, మైసూరు ఇనుము, ఉక్కు కంపెనీ అనుభవాల గురించి చెబుతూ భారతీయ నిపుణులు ఈ ఫ్యాక్టరీలలో ఎంతో సంతృప్తి కరంగా పని చేశారని శ్రీ విశ్వేశ్వరయ్య అన్నారు. విదేశీయ నిపుణుల యాజమాన్యాన కంటే దేశీయ నిపుణులయాజమాన్యాన అదే ఖర్చులతో ఎక్కువ ఉత్పత్తి సాధించవచ్చునని అన్నారు.

సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎన్. హాజి మాట్లాడుతూ ప్రైవేటు యజమానులకు ప్రభుత్వం ఇంకా ప్రోత్సాహం యివ్వాలనీ, రక్షణశాఖ ఫ్యాక్టరీలు, యితర కీలక పరిశ్రమలు మినహా మిగిలినవాటిలో నూటికి 49 వంతుల వాటాలు ప్రైవేటు పెట్టుబడిదారులకివ్వాలని అన్నారు.

పన్నులు సడలించడం ద్వారా ఎక్కువ పెట్టుబడులు పెట్టడానికి సావకాశాలు యివ్వాలనీ ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి వినిమయ వస్తువుల ఉత్పత్తినికూడా పెంచాలని అన్నారు.

జబల్‌పూర్ మతకలహాలు

పరిస్థితి కొంత మెరుగైనట్లు అధికారుల ప్రకటన

జబల్‌పూర్, సెప్టెంబరు 15

జబల్‌పూరులో మతకలహాల పరిస్థితి కొంత మెరుగుగా వున్నట్లు అధికారులు నేడు ప్రకటించారు. సంక్షుభిత ప్రాంతాల్లో ఒకచోట ఘర్షణ జరిగింది. కొన్నిచోట్ల విధ్వంసక చర్యలు జరిగాయి. కత్తిపోట్లకుగురై ఘూనాపూర్ ప్రాంతంలో ఒకరు మరణించారు. 9 మంది గాయపడ్డారు. మూడురోజులుగా జరుగుతున్న ఈకలహాల్లో ఇప్పటికి మొత్తం 7 మంది మరణించారు. నేటి రాత్రి 12 గంటలూ అధికారులు కర్ఫ్యూ విధించారు.

పోలీసులు ఇప్పటికి 600 మందిని అరెస్టు చేశారు. ఇందులో 300 మందిని ఈవేళ అరెస్టు చేశారు.

హనుమంతాల్ ప్రాంతంలో నేటి సాయంత్రం గుమిగూడిన ప్రజలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. ఒక యింట్లోంచి మూడుసార్లు తుపాకి కాల్పులు సాగించినట్లు తెలిసింది. అయితే ఎవరూ గాయపడలేదు.

చైనా వ్యవసాయ ప్రతినిధివర్గం

ఢిల్లీకి మొదటిబృందం ఆగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

భారత దేశంలోని వ్యవసాయ పరిస్థితులను పరిశీలించడానికి భారత ప్రభుత్వంచే ఆహ్వానించబడిన చైనా వ్యవసాయ ప్రతినిధివర్గంలోని ఎనిమిది మంది సభ్యులు నేడు ఢిల్లీ కి చేరుకొన్నారు.

ప్రతినిధివర్గంలో మొత్తం 20 మంది సభ్యులున్నారు. వీరు మన దేశంలో 75 రోజులుండి వివిధ ప్రాంతాల్లోవున్న వ్యవసాయ పరిశోధనా సంస్థలను, వ్యవసాయ కళాశాలలను, దర్శించుతారు. వ్యవసాయ పద్ధతులను పరిశీలించుతారు. ప్రతినిధివర్గంలోని తతిమ్మా సభ్యులు సెప్టెంబరు 20 వ తేదీకి వస్తారని తెలుస్తోంది.

చైనా ప్రతినిధులకు విమానాశ్రయంలో కేంద్ర ఆహార - వ్యవసాయ శాఖల కార్యదర్శి శ్రీ పి. ఎన్. థాపర్, చైనాను దర్శించిన ఇతర ప్రతినిధులు, సీనియర్ అధికారులు, చైనా దౌత్య కార్యాలయ ప్రతినిధులు స్వాగత మిచ్చారు

ఈవేళవచ్చిన ప్రతినిధులు గోధుమలు మొదలుగాగల ఆహారధాన్యాలకు సంబంధించిన పైరులను పరిశీలించుతారు. ఆ తరువాత వచ్చేవారు రెండు బృందాలుగా చీలి ఒకబృందం వ్యాపారపంటలను, తేయాకు, రబ్బరు వగైరా పంటలను పరిశీలించుతారు. మరో బృందం పశుపోషణ, పశువైద్యం వగైరాలను పరిశీలించుతారు.

తెలంగాణా రచయితల సంఘ వార్షికోత్సవం

[1 వ పేజీ తరువాయి]

సంస్థలలో, నా యెరుకలో తెలంగాణ రచయితల సంఘము ముఖ్యమైనది. తెలంగాణమున కీ సంస్థ ప్రత్యేక సందేశము నందజేసినది. అదే మహాంధ్ర సందేశం. దారి తెన్నులేని సంతగోలలో, వినబడీ వినబడని గుసగుసలలో, రెండు మూడు ప్రస్ఫుట కంఠరవములు యావదాంధ్ర దేశమున వినబడినవి; గౌరవం పొందినవి; ఆదరం పొందినవి; పొందుచున్నవి. మబ్బు విడిచిన ఎండవున్న తీక్ష్ణతతో ఆసందేశము పాకినది; వ్యతిరేక వాతావరణమును భేదించుకుని, పొలిమేరలు దాటి ప్రచారంపొందిన మీ సంఘపు ఏడాది పండుగ ఆంధ్రప్రదేశ ముఖ్యనగరంగా నిర్ణయించ బడిన హైదరాబాదునందు జరగడంలో ఒక విశిష్టత వున్నది. తెలంగాణ రచయితలు మహాంధ్ర రచయితలుగా వ్యాప్తిపొంది, వృద్ధిలోకి రాగలరని ఆశిస్తున్నాను.

"వ్యక్తులజీవితములోవలెనే, జాతుల చరిత్రలో కూడా ఒక్కొక్క మహా ముహూర్తము సంభవించును. అట్టితరి ముందు వెనుక లాలోచించి చేసిన సుస్థిర నిర్ణయముపైననే వ్యక్తిగాని, జాతిగాని తన పురోగమనమునకు మార్గ మేర్పరచుకొనగలుగును. ఆంధ్రజాతికా మహూర్తము సంభవించినది. ఏకీకరణము మన నిశ్చయమైనది. ఇంక నీ జాతి భావిచరిత్ర ప్రజ్వలముగా నుండగలదనుటకు సందియములేదు.

"ఇన్నాళ్లుగా 'ఎవరికివారే యమునాతీరే', అన్నట్టు లుంటిమి. కొంత వరకు ఎవరి ప్రయత్నము వారిది. ఎవరి కృషి వారిది. సాహిత్యములో కూడ నంతే. ఆ ప్రత్యేక దృష్టి నేటికిలేదు. అఖిలాంధ్ర సాహిత్యసంస్థ యొకటి ప్రజల ఉత్సాహము మీద ఆధారపడి రూపొందుట అత్యవసరము. దానికి జరగవలసిన కృషి జరుగుతున్నదని వినికిడి. ఆ ప్రయత్నము సఫలమైన నాడు భారతదేశమున తెలుగు సాహిత్య ప్రతిభ చాటుటకు సదవకాశము లభించును. మనదేశమే కాదు. ఏ దేశమైనా బయటనించి వచ్చిన శత్రువుల బలంవల్ల మాత్రం వంచన పొందలేదు. మన పరాజయములకు కారణము అంతశ్శత్రువులు. ఈ అరిష్టములు దాటి అఖిలాంధ్రసాహిత్య పరిషన్నిర్మాణం ముందుకు నడిచినచో విశ్వవిద్యాలయముల సహకారమునకూ, కేంద్ర ప్రదేశ ప్రభుత్వముల సహాయమునకూ లోపముండదని నావిశ్వాసం. ప్రజాభిప్రాయ మట్టి సంస్థను కోరుచున్నది. పత్రికలీవరకే బలపరచినవి. తెలంగాణ వాసులు కార్యదక్షులు. మీరు ప్రారంభించిన ప్రయత్నం సఫలంకాకపోదు. విజయీభవ." అని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉత్సవాలను ప్రారంభించారు.

అఖిలాంధ్ర సాహిత్యపరిషత్

హైద్రాబాద్ ముఖ్య మంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు సభలో ప్రసంగిస్తూ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు సూచనను బలపరిచారు.

అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తు ఏర్పడితే ప్రస్తుతం వున్న సాహిత్య సంస్థల్ని మూసివేయ నక్కర్లేదనీ, అవి కేంద్ర సంస్థకు శాఖలుగా ఉంటూనే స్వతంత్రంగా పని చేసుకోవచ్చుననీ, సాహిత్యరంగంలో అందరి గమ్యమూ ఒక్కటేగనక ఘర్షణ లుండవనీ శ్రీ బూర్గుల అన్నారు.

శ్రీ కాళోజీ నారాయణరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో తెలుగు దేశానికి గొప్ప భవిష్యత్తు వున్నదన్నారు. ఏర్పడబోయే ఆంధ్ర ప్రదేశ్‌లో ఐక్య సాహిత్యసంస్థ ఒకటి అవసరం అన్నారు. ఈ గమ్యాన్ని సాధించడానికై తెలంగాణా రచయితలు పనిచేస్తారనీ, సహకరిస్తారనీ తెలియజేశారు. గత అయిదేళ్ళుగా తెలంగాణా రచయితల సంఘం తెలుగు సాహిత్యాన్ని ప్రచారంలోకి తేవడానికై చేసిన కృషిని వివరించారు.

తెలుగు సాహిత్యరంగంలో వస్తున్న వివిధ ధోరణులను చర్చిస్తూ కొన్ని ధోరణులను పరిణతి పొందించవలసిన అవసరం వుందన్నారు.

కన్నడ సాహిత్యపరిషత్తుకు సంబంధించిన శ్రీ మాస్తి నరసింగరావు గారు ప్రసంగిస్తూ తెలుగూ, కన్నడమూ అక్కచెల్లెళ్ళనడంకన్న కవలలనడం ఉచితం అన్నారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ సి. ఎస్. వెంకటాచార్యులుగారు అతిథులకు స్వాగతవచనాలు పలికారు.

సంఘ కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డిగారు రచయితల సంఘం కార్య కలాపాలపై నివేదిక చదివారు.

మత విద్వేషాలను రెచ్చగొట్టే సంఘ విద్రోహ శక్తులు

భోపాల్ సభలో శ్రీ పంత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

ముస్లింలీగ్ పాత ధోరణులను తిరిగి లేవనెత్తి దేశంలో నెలకొన్న మత సామరస్య వాతావరణాన్ని భగ్నం చేస్తున్న సంఘ వ్యతిరేక శక్తులగురించి జాగ్రత్త వహించాలని కేంద్ర ప్రభుత్వంలో హోంశాఖా మంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ నేడు ప్రజలను హెచ్చరించారు.

నేటి రాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో శ్రీ పంత్ మాట్లాడుతూ యిలా అన్నారు :

'మతప్రవక్తలు' అనే గ్రంథంలో మహమ్మదు ప్రవక్త గురించి అన్న మాటలు చాలా ఆక్షేపణీయకరమయినవి. అవాంఛనీయమైనవి. ఈ పుస్తక ప్రచురణకర్తలు దీని నిపుడు అమ్మడం మానివేశారు. వారి దృష్టికి ఈ అభ్యంతరకర విషయం తెచ్చిన వెంటనే తగుచర్యలను తీసుకున్నారు. ప్రచురణకర్తలు తమ విచారం తెలిపిన తరువాతకూడా దౌర్జన్య పూరితమయిన ప్రదర్శనలను, మతోద్రేకాలను రెచ్చగొట్టడం సబబా ?

ఇది హిందూరాజ్యం అని కొందరు అంటున్నారు. ఇప్పుడు ముస్లింలీగ్ గతి ఏమైందో చూడండి. పాకిస్తాన్ కొరకు ఆందోళన చేసిన ముస్లింలీగ్‌కు పాకిస్తాన్ పరిపాలనలో ఎట్టి స్థానం లేకుండా పోయింది. అందుచేత భారతదేశం పురోగమించాలంటే శాంతి, మత సామరస్యాలను కాపాడుకోవాలి."

సూయజ్ కాలువ సమస్యగురించి మాట్లాడుతూ రాయబారాల ద్వారా ఈ సమస్యను పరిష్కరించకపోతే ప్రపంచంలో చాలా తీవ్ర పరిస్థితు లేర్పడతాయని శ్రీ పంత్ హెచ్చరించారు.

"యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. మధ్య మధ్య మెరుపులు కూడా కనిపిస్తున్నాయి. ఇట్టి స్థితిలో భారత ప్రజలుఅంతరంగికవిషయాల్లోనే గాక బయట ఏమి జరుగుతున్నదో కూడాకనిపెట్టి ఉండాలి.

ఈ సమస్యపై ఈజిప్ట్ వైఖరి హేతుబద్ధంగా ఉందని నమ్ముతూండటంవలన దీనికే భారతదేశం బలపరుస్తున్నది. ఈజిప్ట్ ముస్లిందేశం. ముస్లిం ప్రజల ప్రయోజనాలే తమ లక్ష్యమని చెప్పే పాకిస్తాన్ సూయజ్ కాలువ విషయంలో ఈజిప్టును బలపరచలేకపోయింది. ముస్లింప్రజల హితులెవరో, క్షేమంకోరే వారెవరో ముస్లిములు ఇప్పుడు గ్రహించవచ్చు.

ఇప్పుడు యుద్ధం సంభవిస్తే బడుగు దేశాలలోను వెనుకబడిన దేశాలలోను సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయి. అందుచేత ప్రపంచంలో శాంతి నెలకొల్పేందుకు భారతదేశం ఎంతో ఆతురతగా ఉంది.

నవంబరు 1 వ తేదీన అమలులోకి వచ్చే రాష్ట్రాల పునర్విభజనతో భారత దేశ పటం కొంతవరకు మారుతుంది. దేశ ఐక్యతకు ప్రతివారు కృషి చేయాలని కోరుతున్నాను, అని పంత్ తన ప్రసంగం ముగించారు.

ఆగ్రాలో పనివారి తొలగింపు

ఆగ్రా, సెప్టెంబరు 16

ఆగ్రాలోని రక్షణశాఖ కర్మాగారంనుంచి కొన్ని వందలమంది పనివారు నిన్న తొలగించబడ్డారు. ఒక్కొక్క నెల జీతం ఇచ్చి వీరిని పంపేశారు.

రక్షణశాఖకూ, రక్షణ కర్మాగారాల పనివారి సమాఖ్యకూ జరిగిన ఒప్పందాలకు పనివారిని పంపివేయడం వ్యతిరేకమనీ, చట్టవిరుద్ధము అనీ పనివారిసంఘం కార్యదర్శి ప్రకటించారు. కార్మికకమిటీతో సంప్రదించడంగాని, వారికి తెలియపరచడంగాని చేయలేదన్నారు. పనివారికి మరో వుద్యోగం చూపడం బాధ్యతను ప్రభుత్వం నిర్వహించలేదన్నారు.

పనివారి సంఘం పరిస్థితులను సమగ్రంగా ఆలోచిస్తూంది.

మలయా ఆంధ్రులు

విద్యా సౌకర్యాల డిమాండు

పెనాంగ్, సెప్టెంబరు 15

మలయాలోనున్న తెలుగు వారు ఈ మధ్యనే 'ఆంధ్ర మహాసభ'ను ఏర్పరచుకొన్నారు. ఆ సభ తరఫున నలుగురు ప్రతినిధులు నేడు మలయా విద్యాశాఖమంత్రి డాటో అబ్దుల్ రజాక్ బిందాలోను కలుసుకొని ప్రభుత్వ విద్యాలయాలలోనూ, ప్రభుత్వ సహాయం పొందుతున్న విద్యాలయాలలోనూ తెలుగు పిల్లలకు విద్యా సౌకర్యాలు కలిగించాలని కోరారు.

ఫెడరేషన్ శాసన సభలో ఈ విషయం చర్చిస్తానని మంత్రి వాగ్దానం చేశారు

తర్వాత వీరు దేశీయ శాఖా ఉపమంత్రిని కలుసుకొని మలయా రేడియోలో తెలుగు భాషా ప్రసారాలను ప్రవేశ పెట్టాలని కోరారు.

* * *

అంతర్జాతీయ వ్యవసాయ యువకుల సంస్థ కార్యాకలాపాలు భారత వ్యవసాయాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పంజాబురావు దేశముఖ్ అన్నారు.

ఇతర పార్టీలతో ఎన్నికల మైత్రి చేసుకోబోరట

సోషలిస్టు పార్టీ కార్యదర్శి ప్రకటన

నాగపూర్, సెప్టెంబరు 15

ఇతర పార్టీలు వేటితోను సోషలిస్టుపార్టీ ఎన్నికల ఒప్పందాలూ, సర్దుబాట్లూ చేసుకోదు. కొన్ని సిద్ధాంతాలు పెట్టుకొని తనకు తానే జనరల్ ఎన్నికలలో దిగుతుంది - అని పార్టీ కార్యదర్శి శ్రీ విపిన్‌పాల్ దాస్ ఇక్కడ నేడన్నారు.

సోషలిస్టుపార్టీ కొత్తదికనక గుర్తించబోమని ఎన్నికల కమిషన్ వారు అభ్యంతరం చెప్పడం అన్యాయమని ఆయన అన్నారు.

* * *

అమృతసర్ జిల్లాలో ప్రవేశించవద్దని అ. భా. భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ దేవ్‌ప్రసాద్‌ఘోష్‌పై పంజాబు ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీచేసింది.

ఈడెన్‌కు నెహ్రూ లేఖ

సూయజ్ సమస్యగురించి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

సూయజ్ సంక్షోభాన్ని గురించి ప్రధాని నెహ్రూ బ్రిటిష్ ప్రధాని ఈడెన్‌కు మరొక వ్యక్తిగత లేఖను పంపినట్లు తెలుస్తున్నది. సూయజ్ సమస్యపై కామన్సు సభలో చర్చ జరగకముందు మొదటి లేఖను నెహ్రూ పంపారు.

విదేశాంగమంత్రి హోదాలో నెహ్రూ అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్‌కు, బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్‌కి రెండు లేఖలు పంపినట్లు తెలుస్తున్నది. వినియోగదారుల సంఘం ప్రతిపాదనపట్ల భారత దేశం అభిప్రాయాలను నెహ్రూ ఈలేఖలలో వివరించారట. సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం అవసరమనినొక్కి చెప్పారట.

బలప్రయోగంద్వారా సూయజ్‌లో నౌకలు నడపడానికి అమెరికా ప్రయత్నించదని, బ్రిటన్, ఫ్రాన్సులు బలం ప్రయోగించదలచితే ఒంటరిగా చేయవలసి వుంటుందని అమెరికా ప్రకటించడాన్ని ఇక్కడ హర్షిస్తున్నారు. డల్లెస్ ఈ దృక్పథాన్ని అనుసరించి, లండన్ సమావేశంలో తన పలుకుబడిని ఉపయోగిస్తాడని అనుకుంటున్నారు.

బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలు ప్రతిపాదిస్తున్న వినియోగదారుల పథకంలో ఒక పెద్ద లోపం వుందని వీరంటున్నారు. వినియోగదారులు తమ నౌకలకు పైలట్లను తామే తీసుకు వెళ్ళినప్పటికీ, తీరంనుంచి ఈజిప్షియన్ సిగ్నలింగ్ అధికారులు సహకరించకపోతే నౌకలు నడవలేవు. కాని దీన్ని బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వాలు అంగీకరించడంలేదు. ఇది 1888 ఒప్పందానికి విరుద్ధమని ఇక్కడ విజ్ఞులంటున్నారు.

ఈ సందర్భంలో రేపు కెయిరోకు శ్రీ కృష్ణమీనన్ ప్రయాణం చాల ప్రాముఖ్యతగల విషయమని భావించబడుతోంది. సాధ్యమైతే వినియోగదారులసంఘం పథకాన్ని, సంప్రతింపుల సంఘాన్ని నియమించాలనే ఈజిప్ట్ పథకాన్ని సమన్వయ పర్చడానికి ఇండియా ప్రయత్నించవచ్చునంటున్నారు.

నిరాయుధీకరణకు అగ్రరాజ్యాల సంప్రతింపులు

ఐసెన్‌హోవర్‌కి లేఖలో బుల్గానిన్ సూచన

లండన్, సెప్టెంబరు 15

ఐసెన్‌హోవర్‌కి బుల్గానిన్ రాసిన లేఖలో, అణ్వాయుధాలనునిషేధించాలనీ, సాయుధబలాలను తగ్గించాలనీ సోవియట్ గతంలో చేసిన ప్రతిపాదనను పునరుల్లేఖించారని మాస్కో రేడియో నేడు తెలిపింది.

వాషింగ్టన్‌లోని సోవియట్ రాయబారి జారుబిన్ ఈ లేఖను డల్లెస్‌కి అందజేశారని అమెరికా ప్రభుత్వం ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఐసెన్‌హోవర్ ఇటీవల రాసిన ఒక జాబుకు ఈ లేఖ జవాబు.

ఐసెన్‌హోవర్ తన జాబులో సాయుధ బలాలను తగ్గించడం గురించిగాని, అణ్వాయుధాల నిషేధం గురించిగాని ఏమీ అనలేదని బుల్గానిన్ తన లేఖలో పేర్కొన్నారని మాస్కో రేడియో తెలిపింది.

ఐ. రా. స. నిరాయుధీకరణ సంఘంలో నిరాయుధీకరణ విషయమై పరిష్కారం ఏమీ కుదరలేదు కాబట్టి, ఇందుకు సంబంధించిన దేశాల మధ్య సంప్రతింపుల ద్వారానే పరిష్కారం సాధ్యమని బుల్గానిన్ తెలిపారు.

విమానాలద్వారా పరిశీలన ఉండాలని ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదన ఆందోళనకరమని ఆయన అన్నారు.

అటువంటి పరిశీలనలు ఉద్రిక్తతను తగ్గించేందుకు బదులు, ఇంకా తీవ్రం చేసి, యుద్ధ వాతావరణాన్ని ఏర్పరచగలవన్నారు.

అణ్వాయుధాల పాటవ పరీక్షలను ఆపివేయడానికి, అంతర్జాతీయ ఒడంబడికగాని, అవగాహనగాని అక్కరలేదన్నారు. ఇప్పుడు పరీక్షలు ఏ మారుమూల జరిగినా కనిపెట్టివేయగలంతగా విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి పొందిందన్నారు. అందువల్ల ఈసమస్యను మొత్తం నిరాయుధీకరణ సమస్యతో ముడిపెట్ట నక్కరలేదన్నారు.

లండన్ సభలో అమెరికా పాత్ర

వాషింగ్టన్ అధికారుల వివరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 15

ఈజిప్ట్ అధ్యక్షులు నాజర్ అభ్యంతరాన్ని ఖాతరు చేయకుండా బ్రిటను ఫ్రాన్సులతోకలసి వాడకందార్లసంఘాన్ని ఏర్పాటు చేయడమే అమెరికా కృతనిశ్చయమని విదేశాంగ శాఖాధికారులు నేడిక్కడ వెల్లడి చేశారు.

అయితే సూయజ్ సమస్య విషయంలో ఆసియా, తదితర మధ్య ప్రాచ్యదేశాల సద్భావాన్ని పోగొట్టుకోకుండా, ఈజిప్ట్ మెడలు వంచటం యెలాగా అని అమెరికా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈజిప్ట్‌పై బలప్రయోగం జరిపితే, కామన్వెల్తులోని ఆసియా దేశాలు దానిలో నుంచి వైదొలగే ప్రమాదం కలదని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి కేసీ ఆస్ట్రేలియా మంత్రివర్గ సమావేశంలో హెచ్చరిస్తూ ప్రసంగించినట్లు కాన్‌బెర్రానుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

పాకిస్తాన్‌లో ఇటీవల సుహ్రావర్ది నాయకత్వాన ఏర్పడిన నూతన ప్రభుత్వం వైఖరి మహమ్మదలీ ప్రభుత్వ వైఖరికి భిన్నంగా వుందని కరాచీనుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి.

లండన్ సమావేశం చర్చనీయాంశాలు

సెప్టెంబరు 19 వ తేదీన లండన్‌లో సూయజ్ కాలువ వాడకందార్ల సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు జరుగబోతున్న సమావేశంలో, ఈ క్రింది మూడు అంశాలను చర్చిస్తారని అధికార రీత్యా నేడు లండన్‌లో ప్రకటించారు. (1) మెంజీస్ సంఘం నివేదిక పరిశీలన: దానిపై తీసుకోదగు చర్యలు గురించి చర్చ (2) నాజర్ సూచించిన ప్రతిపాదనల పరిశీలన (8) కాలువ వాడకందార్ల సంఘం ఏర్పాటు.

లండన్ సమావేశంలో డల్లెస్ పథకాన్ని బలపర్చిన దేశాలన్నింటికీ ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానాలు పంపారు. లండన్ సమావేశానికిఆహ్వానించబడిన దేశాలివి: ఇటలీ, పశ్చిమ జర్మనీ, హాలెండ్, జపాను, నార్వే, స్వీడన్, డెన్మార్కు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్పెయిన్, పాకిస్తాన్, టర్కీ, ఇరాన్, ఇథియోపియా, పోర్చుగల్.

వాడకందార్ల సంఘాన్ని ఏర్పరచే విషయమై చర్చించేందుకు జరుగుతున్న లండన్ సమావేశంలో పాల్గొనటానికి ఇంతవరకు ఒక్క జపాను దేశం మాత్రమే తన అంగీకారాన్ని తెల్పింది

పశ్చిమరాజ్యాల పన్నాగం

సూయజ్ కాలువ వాడకందార్ల సంఘంఅంటూ ఒక దానిని ఏర్పాటు చేసి, దాని తరఫున నౌకలనుసూయజ్ కాలువ ద్వారా నడుపుకు పోవటానికి ప్రయత్నించాలనీ, అప్పుడు గనుక ఈజిప్ట్ అందుకు అడ్డుతగిలితే దానిని సాకుగా తీసుకొని ఈజిప్ట్‌పై బలప్రయోగం జరపాలనీ పశ్చిమ రాజ్యాలు ప్లాను వేసుకొన్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

సూయజ్ సమస్యపై హంగరీ వైఖరి

వియన్నా, సెప్టెంబరు 15

సూయజ్ వివాదాన్ని పరిష్కరించటానికి ఈజిప్ట్ సూచించిన ప్రతిపాదనలను హర్షిస్తూ హంగరీ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. సూయజ్ కాలువ వాడకందార్ల సంఘాన్ని ఏర్పాటు చేయటానికి పశ్చిమ రాజ్యాలవారు పన్నిన పన్నాగాన్ని ఆ ప్రకటనలో హంగరీ ప్రభుత్వం ఖండించింది.

ఇండొనేషియాకు రష్యా రుణం

జకార్తా, సెప్టెంబరు 15

సోవియట్ నుంచి యంత్రాలనూ, యంత్ర పరికరాలనూ తెప్పించుకోవటందుకై రష్యా ఇండొనేషియాకు పదికోట్ల డాలర్ల అప్పు నివ్వడానికి అంగీకరించింది.

ఈ అప్పుతోకొన్న యంత్రాలు పనిప్రారంభించాక పదిహేనేళ్ళ లోపున నూటికి రెండున్నర రేటున వడ్డీతో అప్పు చెల్లించాలనీ, అయితే అప్పును పౌనులలోగాని, మాదివస్తువుల రూపంలోగాని చెల్లగట్టవచ్చునని ఒప్పందం తెలుపుతూంది.

మరమగ్గాలను చేనేత వారంతా ఐక్యంగా ప్రతిఘటించాలి

సూయజ్ సమస్యపై ప్రపంచ ప్రజలంతా ఈజిప్టు తరఫునే

ఏలూరుసభలో శ్రీ సుందరలాల్

ఏలూరు, సెప్టెంబరు 14

సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులూ, భారత చైనా మిత్రమండలి అధ్యక్షులూ అయిన శ్రీ సుందరలాల్ ఇటీవల ఇక్కడికి వచ్చారు. వారి ఆగమనం సందర్భంలో పౌరసమితి బహిరంగ సభను ఏర్పాటు చేసింది. ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వారణాసి పద్మనాభంగారు సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర శాంతిసంఘ కార్యదర్శి శ్రీ వై. బాలకోటయ్యగారు శ్రీ సుందరలాల్‌ను సభకు ఎరుక పరచారు. శ్రీ సుందరలాల్ అమెరికా, బ్రిటన్ మొదలయిన సామ్రాజ్యవాద దేశాలు అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ ప్రపంచాన్ని కలవర పెడుతున్న సూయజ్ సమస్యను వివరించారు.

వారిట్లా ఉపన్యసించారు:

"సూయజ్ కాలువను ఫ్రెంచివారు త్రవ్వారనే భ్రమ విద్యావంతుల్లో కూడా వుంది. నైలునది పాయల్లో ఒకటి సూయజ్ అనే గ్రామంవద్ద ఎర్రసముద్రంలో కలిసింది. ఆ పాయను ఆధారం చేసుకొని త్రవ్విన కాలువ ఇది. అందుకే ఆ పేరు. దీనిని మొదట 3800సంవత్సరాల క్రితం త్రవ్వారు. ఈజిప్ట్ రాజులే దానిని త్రవ్వించారు. దానిలో 700 సంవత్సరాలు నవకలు నడిచాయి. ఈజిప్ట్ రాజవంశం మార్పులతో కాలువ అభివృద్ధి కూడా మారుబడింది. క్రీ. పూర్వం 500 ఏళ్ళక్రితం మరోమారు త్రవ్వారు. 6-8శతాబ్దాలు పనిచేశాక, మళ్ళీ పూడిపోయింది. ఫ్రెంచివారు దీని పూడిక తీయించారు. అది నాలుగోమారు. దీనిని త్రవ్వడంలో 120 వేలమంది ఈజిప్ట్ శ్రామికులు మరణించారు. అయినపుడు ఆ గొప్పతనం ఫ్రెంచివాళ్ళ దెట్లా అవుతుంది?

"కాబట్టి సూయజ్ కాలువపై ఈజిప్ట్‌కున్న హక్కుల్ని గుర్తించి సామ్రాజ్యవాదుల ఆటలుసాగకుండా చేయాలి" అన్నారు.

చినగోపతి

ఖమ్మంతాలూకా చినగోపతి యువకులు శ్రీ సంపెట రామారావుగారి అధ్యక్షతను సమావేశమై రామాకాట్యమండలిని స్థాపించుకున్నారు.

రేడియో

సెప్టెంబరు 18 మంగళవారము

విజయవాడ

ఉదయం: 7-15 పల్లెదం సంకీర్తనలు: తెలుగు: 7-30 [illegible]; 12-30 ఎస్. వి. రామకృష్ణన్; 1-0 గీతమంజరి; 1-30 గానసుధ: ఎస్. జి. కిట్టప్ప; 2-0 బుర్ర కథలు; 5-30 కొడవర్తి సాంబశివరావు: కృతులు; 6-15 శ్రీలుపొంగిన జీవగడ్డ: కర్నూలు జిల్లా (రూపకము); 7-15 పురాణ కాలక్షేపం: పెండ్యాల నాగభూషణం; 7-30 దాలిపర్తి పిచ్చహరి: నాదస్వరం; 8-30 ఫిల్మ్ గీతాలు; 9-15 తెలుగు [illegible]: ప్రసంగం - రావులపర్తి భద్రిరాజు; 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము: కృతులు. 10-0 ప్రసార సమాప్తి.

మద్రాసు బి.

ఉదయం: 7-15 ఉదయగానము: 7-30 కృతులు; 12-0 కార్మికులకు; 12-30 ఎస్. వి. రామకృష్ణన్; 1-0 గీతమాలిక; 1-40 గానమంజరి; 2-0 సుగమ్ సంగీత్; 2-10 వి. రాజ్యలక్ష్మి వీణ; 6-15 శ్రీలుపొంగిన జీవగడ్డ: కర్నూలుజిల్లా (రూపకము); 7-15 పురాణకాలక్షేపం: పెండ్యాల నాగభూషణం; 10-0 గానలహరి, 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 7-15 జయలక్ష్మి సంతానం; 8-30 ఖయాల్, 8-45 అలీబ్ హుసేన్ ముస్లి: భజన్; 12-30 మిశ్రమాలు; 1-0 భజన్, తుమ్రి; 1-10 గేయగుచ్ఛం; 3-40 పాఠకులకు; 6-30 కోర్ట్ [illegible] (ప్రసంగము); 7-15 గీతావళి: పి. [illegible] విక్టర్; 7-45 ఆప్ కా [illegible]; 7-50 భజన్; 8-0 ఖయాల్; 8-30 జయలక్ష్మి సంతానం; 10-0 ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘ కార్యకర్తల సభ విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 15

మరమగ్గాల ఏర్పాటుయెడ తీవ్ర అసమ్మతిని తెలుపుతూ, రిజిస్ట్రేషను నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర చేనేత కార్యకర్తల విస్తృత సమావేశంలో తీర్మానించారు.

ఈ నెల 9, 10 తేదీలలో ఇక్కడ జరిగిన యీ సమావేశానికి శ్రీ మెట్ల వీరయ్యగారు అధ్యక్షత వహించారు.

దేశాభివృద్ధికొరకు అమలు జరుపుతున్న రెండవ పంచవర్ష ప్రణాళికలో వస్త్రోత్పత్తి విషయంలో ప్లానింగ్ కమిటీవారు చేసిన నిర్ణయాలనుగూర్చి, వస్త్రాల వుత్పత్తిని పెంచుటకు చేనేత రంగంలో మరమగ్గాలను (పవర్ లూమ్స్) ప్రవేశ పెట్టడాన్ని గూర్చి సంఘాధ్యక్షులు శ్రీ మెట్ల వీరయ్యగారు వుపాధ్యక్షులు శ్రీ పుత్సల సత్యనారాయణ యం. యల్. ఏ. గారూ విపులంగా మాట్లాడారు.

అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించారు.

మరమగ్గాలు

ఇటీవల భారత ప్రభుత్వం తన నూతన టెక్స్‌టైలు విధానాన్ని ప్రకటించింది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో అవసరమయ్యే బట్టను, ఎగుమతి చేసేబట్టను అంచనా వేసి వస్త్రోత్పత్తినియుక్కువ చేయాలనిసూచించింది. అందుకు అనుగుణ్యంగా చేనేతరంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్ట నున్నట్లు ప్రకటించింది.

భారీ పరిశ్రమలపై కేంద్రీకరించి దేశ పారిశ్రామికాభివృద్ధిని సాధించేందుకు పునాదులువేయాలని, నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చేతివృత్తులకు ప్రోత్సాహ మివ్వాలనీ ప్రభుత్వ నాయకులు పదే పదే ప్రకటించారు. ఈ వైఖరిని చేనేత పారిశ్రామికులంతా హర్షించారు. కాని వస్త్రోత్పత్తి సమస్య వచ్చేసరికి ప్రభుత్వం ఆ విధానాన్ని విడనాడుతోంది. చేనేత పారిశ్రామికులకు తగు ప్రోత్సాహ మిచ్చి, సక్రమంగా నూలు సరఫరాచేసి పూర్తిగా పని కల్పించితే 450 కోట్లగజాల గుడ్డ వారిచే వుత్పత్తి చేయించవచ్చని ఆనేక ప్రభుత్వ నివేదికలు విదితం చేస్తున్నాయి. ఇప్పుడు చేనేత పారిశ్రామికులు ఉత్పత్తిచేస్తున్నది 160 కోట్ల గజాల గుడ్డమాత్రమే. ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో అంచనాలనుబట్టి అదనంగా అవసరమయ్యే 170 కోట్ల గజాల గుడ్డను తగు ప్రోత్సాహమిచ్చి, నూలు సప్లయి పూర్తిగాచేసి నేయించేటందుకు పూర్తిగా అవకాశమున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితిలో మరమగ్గాలను ప్రవేశ పెట్టజూడటం అనుచితమని యీ సమావేశము భావిస్తోంది.

చేనేతవారిని నిరుద్యోగానికి గురిచేయవద్దు

ప్రణాళికాసంఘం ఏటా 100 కోట్ల గజాల గుడ్డను ఎగుమతి చేయాలని అంచనా వేస్తున్నది. కాని గుడ్డ యెగుమతులు 1954 లో 87 కోట్ల గజాలైతే 1955 లో 75 కోట్ల గజాలుమాత్రమే. ఆ తర్వాత కూడా 55 సం॥ మొదటి ఆరుమాసములకంటె 56 సం॥ మొదటి ఆరుమాసములలోనూ యెగుమతి యింకా తగ్గినట్లు ప్రభుత్వ లెఖ్కలు రుజువు చేస్తున్నాయి.

బట్టలఎగుమతిలో విదేశాల పోటీని ఎదుర్కోవడం పెద్ద సమస్యగావుంది. అందుచేత నికరంగా 100 కోట్ల గజాలైనా ఎగుమతి చేయగలమని చెప్పలేకుండా వున్నాము. పంచవర్ష ప్రణాళికను అమలుజరపడంలో ప్రజలపై భారాన్ని పెట్టబద్ధలుల్ని ప్రభుత్వం చేపట్టుతున్నందున యిక్కడ బట్టలు కొనగలశక్తి ప్రజలలో యెంతవరకు అభివృద్ధి అవుతుందో అంచనా వేయడం కష్టం. ఈపరిస్థితుల్లో వున్నమగ్గాలకు పూర్తిగాపనిచేయించి, నిరుద్యోగసమస్యనునివారిస్తూ, చేనేత పారిశ్రామికులకు పూర్తిగా పనికల్పిస్తూ అధిక వస్త్రోత్పత్తిని సాధించవలసి యుండగా, అనేక మిల్లువస్త్రాల పోటీతట్టుకోలేకుండావున్న చేనేత మగ్గాలను పవర్‌లూమ్స్ పోటీకిగూడా గురిచేయడంగాని, అంగుమూలంగా కొంత మంది చేనేత వారిని నిరుద్యోగానికి గురిచేయడంగాని సమంజసంగాదు.

ఇతర వృత్తులు అభివృద్ధి అవుతాయనీ, తద్వారా నిరుద్యోగసమస్య పరిష్కారం అవుతుందనీ ఆశించడానికి కూడా ఆస్కారం కన్పడటంలేదు. రెండోపంచవర్ష ప్రణాళిక కాలంలో కొత్తగా పనిలోకి వచ్చే 2 కోట్ల మంది వయోజనులలోనూ 180 లక్షల మందికి ఈ పని చూపగలుగుతామని ప్రణాళికాసంఘం అంచనా వేస్తున్నది ఇందుకుతోడు మరమగ్గాల ప్రవేశం వలన చేనేతపారిశ్రామికులు యేమేరకు నిరుద్యోగానికి గురి అయినా సమాజం పెద్ద చిక్కులను ఎదుర్కొనవలసి వస్తుంది.

కనుక అనుకూలమైన పరిస్థితులను కల్పించకుండా కేంద్రప్రభుత్వం మరమగ్గాలను చేనేత పారిశ్రామికులపై రుద్దాలని చూడడం హానికరమని యీ సమావేశం భావిస్తూంది. అటువంటి ప్రభుత్వ ప్రయత్నంయెడల తీవ్ర అసమ్మతిని వెల్లడిస్తోంది.

చేనేతమగ్గాల రిజిస్ట్రేషను

చేనేతమగ్గాలను రిజిస్టర్ చేయించాలనీ, లైసెన్సుపొందుతూ దానిని ప్రతిసంవత్సరం పునరుద్ధరించుకోవాలనీ కేంద్రప్రభుత్వం నిర్ణయించడంపై యీ సమావేశం తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తున్నది. ఈ నిర్ణయం చేనేత వారికి ఎంత మాత్రం వుపయోగకారి కాకపోగా అనేక యిబ్బందులకు గురిచేయగలదు.

ఫామస్ కమిటీ, బి.వి. నారాయణ స్వామి రిపోర్టుల ద్వారా యింత క్రితమే చేనేత మగ్గాల లెక్కలను ప్రభుత్వం సేకరించి వున్నది. ఇటీవల నూలు రేషనింగు జనాభా లెక్కలు కూడా పై అంచనాలకు సరిగా నే వున్నవి. కేవలం సంఖ్య తెలుసుకోవడం కొరకే యీ నిర్ణయం అయితే అందుకు చాలా మార్గాలున్నాయి. ఈ రిజిస్ట్రేషన్ వనుక చేనేతకు ప్రమాదం తెచ్చి పెట్టే వుద్దేశం వున్నట్లు యీ సమావేశం భావిస్తూ దానిని వుపసంహరించు కోవలసినదిగా కోరుతున్నది.

ఇతర తీర్మానాలు

శ్రీ పెండెం వెంకట్రాములుగారి మరణానికి సానుభూతి తెలియచేస్తూ, యిటీవల హైదరాబాద్ రైలు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తూ సమావేశంలో తీర్మానాలు చేశారు. జైళ్లలోవున్న కార్మిక నాయకులను విడుదల చేయాలనీ, చౌక డిపోలు పెట్టి ఆహార వస్తువుల ధరలను అదుపులో పెట్టాలనీ, నూలురేట్లు తగ్గించి విరివిగా సరఫరా చేయాలనీ, వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలకు రిబేటు సకాలంలోఇచ్చి వాటి వ్యాపారానికి తోడ్పడాలనీ, చేనేత వారినందరినీ సొసైటీలలో చేర్చుకోవాలనీ, కోపరేటివ్ సొసైటీల వెలుపల వున్న మూడింట రెండువంతుల చేనేత మగ్గాలకుకూడా రిబేటు, ఇండ్లు కట్టుకొనుటకు గ్రాంటులు, అప్పులు మొదలైన సౌకర్యాలు కలుగచేయాలనీ తీర్మానించారు.

పైన వివరించిన చేనేత పారిశ్రామికుల హక్కులకై చేనేతవారంతా ఐక్యమై కృషిచేయాలనిగూడా విజ్ఞప్తి చేశారు.

చౌక డిపోలు తెరచి పేదల్ని ఆదుకోవాలి

వివిధ ప్రాంతాలనుంచి అభ్యర్థనలు

వెంకటగిరి, సెప్టెంబరు 13

నెల్లూరు జిల్లా వెంకటగిరిలో వెంటనే చౌకడిపోలు పెట్టి హెచ్చు ధరలకు బియ్యంకొనలేక అవస్థలుపడుతూన్న ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతూ శ్రీ బీరం రామనాథంగారు ఒక విజ్ఞప్తి చేశారు.

వేటపాలెం సెంటరులో

గుంటూరుజిల్లా వేటపాలెం సెంటరు కమ్యూనిస్టు సర్వసభ్య సమావేశం యీ నెల 9 న జరిగింది. శ్రీ పి. శ్రీరాములుగారు పార్టీ రాజకీయ తీర్మానాన్ని వివరించారు. అనంతరం గ్రామాలలో చౌకడిపోలు పెట్టాలనీ, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ సమయంలో రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, బంజర్లు పేదలకు, వ్యవసాయ కూలీలకు పంచాలనీ కోరుతు తీర్మానాలు చేశారు.

మంగళగిరిలో

గుంటూరుజిల్లా మంగళగిరి కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన ఇటీవల జరిగిన బహిరంగసభకు శ్రీ సూర్యచంద్రరావుగారు అధ్యక్షత వహించారు. పట్టణంలో వెంటనే చౌక డిపోలు యేర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ శ్రీ సూతక్కి వెంకట రంగారావుగారు ఉపన్యసించారు. అనంతరం చౌకడిపోలకొరకు పట్టణ ప్రజలు సంతకాలు చేసిన విజ్ఞప్తులను డిప్యూటీ తహస్సిల్దారుకు సమర్పించారు.

నందిగామ తాలూకాలో

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కమ్యూనిస్టుకమిటీ ఇటీవల సమావేశమై గ్రామగ్రామాన చౌకడిపోలు ఏర్పరచి పేదలు పస్తులకు గురికాకుండా చూడాలనీ, ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవ సమయంలో రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలనీ, కవులకు రక్షణ కలిగిస్తూ చట్టం సవరించాలనీ కోరుతూ కొన్ని తీర్మానాలు ఆమోదించారు.

దివి తాలూకాలో

కృష్ణాజిల్లా దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ, రైతుసంఘము, కూలీ సంఘముల తరపున యీ నెల 10 వ తేదీన బందరు డిప్యూటీ కలెక్టరుగారిని శ్రీ మాలెంపాటి భాస్కరరావు, కత్తుగడ్డ కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు. తాలూకాలో ధాన్యము, బియ్యము ధరలు పెరిగిపోయి కూలీలు, తదితర పేదలు అనేక కష్టాలు పడుచున్నారనీ, చౌకడిపోలు ఏర్పర్చి బియ్యము శేరు 1 కి 0-6-0 చొప్పున అమ్మించాలని మెమొరాండంలో కోర్కొన్నారు.

దివితాలూకా నిడుమోలు ఫిర్కా గ్రామాల కూలీల ప్రతినిధులు 30 మంది వచ్చి 3 వేల సంతకాలుగల మెమొరాండము డిప్యూటీ కలెక్టరుకు అందచేశారు. నిడుమోలు, కాజ, చిన ముత్తేవి, పెదముత్తేవి, కూచిపూడి, ఘంటసాల, పెనుమత్ర గ్రామాలలో వెంటనే చౌకడిపోలు తెరిపించి బియ్యము మణుగు రు18-8-0 లకు అమ్మించాలని కోరారు.

డిప్యూటీ కలెక్టరు సమాధానం చెపుతూ యిప్పటికి తాలూకాలో 7 డిపోలు ఏర్పాటు చేయవలసిందిగా వ్రాశామనీ, యింకా ఎక్కువ డిపోలు అవసరమని ప్రభుత్వానికి తెలియపరుస్తామనీఅన్నారు. సొసైటీలద్వారా అమ్మించుతామని, బహుశా బర్మా బియ్యము యిస్తామనీ తెలియజేసారు. బర్మా బియ్యం ఎట్లా వుంటవోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

తునిలో

తూర్పు గోదావరిజిల్లా తుని పట్టణంలో వ్యవసాయ కూలీలు తదితరులు 200 మంది ఇటీవల ఆకలియాత్ర జరిపి మేజిస్ట్రేటు కచేరికి వెళ్ళి పట్టణంలో వెంటనే చౌకడిపోలు యేర్పాటు చేయాలని కోరుతూ ఆఫీసులో నున్న హెడ్ గుమాస్తాకు మెమొరాండం సమర్పించారు. ఈ యాత్రకు శ్రీయుతులు ఇనుగంటి నారాయణరావు, ఉప్పలూరి సుబ్బారావు, బి. వెంకట్రావు, పోతయ్యగార్లు నాయకత్వం వహించారు.

కుమారపురం మునసబు హత్య

తుని, సెప్టెంబరు 12

ఎలమంచిలి తాలూకా కుమారపురం గ్రామ మునసబు శ్రీ సీలాపు కనకయ్య సమ్మినాయుడి ఆదివారం రాత్రి యింట్లో నిద్రపోతుండగా ఎవరో హత్య చేశారు.

అనుమానంమీద పోలీసులు ఒకరిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

వేరుశనగకు తెగుళ్ళు

మిర్యాలగూడెం తాలూకాలో రైతుల భయాందోళన

మిర్యాలగూడెం, సెప్టెంబరు 14

నల్లగొండజిల్లా మిర్యాలగూడెం తాలూకాలో తీతకు వచ్చే సమయానికి అగ్నిమండలపు రోగం తగిలి వేరుశనగ పైరు సర్వనాశనమై పోతున్నది.

అతివృష్టి ఫలితంగా తాలూకాలో ఇంతవరకుండే నెట్టపైరులకు విపరీతమైన నష్టం సంభవించింది. సజ్జ, పెసర, వేరుశెనగ పైర్లు సకాలములో వేయలేదు. విత్తనములువేసిన వెంటనే వరుసగా వర్షములు కురిసినందువల్ల చేలు జాలుబట్టి పోయినవి.

వేరుశనగచేలకు తొలుత పేనుబంక పట్టి నెలరోజులదాకా పైరును పెరగనివ్వలేదు. ప్రస్తుతం అనేకగ్రామాలలో అగ్నిమండలరోగము (ఆకులు ముడుచుకొని ఎండిపోవుట) వ్యాపించింది. విత్తనములు కూడా మళ్లవని రైతాంగం భయపడుతున్నది.

చల్లతెగులు, దుంపతెగులు, ఎర్రబొమ్మిడితోపాటు గొట్టపు రోగమూ వ్యాపించి మాగాణి పైరులుగూడా దెబ్బతింటున్నాయి.

తక్షణమే రోగముల బారినుండి పంటలు రక్షించేందుకు అవసరమైన మందులు సప్లయిచేసి, వాటిని ఉపయోగించు విధానముకూడా నేర్పి, వ్యవసాయ శాఖవారు ప్రత్యక్షంగా రైతులకు తోడ్పడాలని మిర్యాలగూడెం తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి చల్లా సీతారామయ్యగారు ఒక ప్రకటన చేశారు.

ంంంంంం

అమలుజరగని ప్రభుత్వ ఉత్తర్వు

హుజూర్‌నగరుతాలూకాలో రెవెన్యూ అధికార్ల నిర్లక్ష్యం

హుజూర్‌నగరు, సెప్టెంబరు 11

హుజూర్‌నగరులో హరిజనుల ఇండ్లవసతికై ప్రభుత్వం మంజూరు చేసిన భూమిలో కొందరు చొప్పదొర్లు ఏర్పాటు చేసుకుని ఆక్రమించుకున్నారు. వారిని తొలగించి ఈ భూమిని హరిజనులకు దఖలుపరిచేందుకు స్థానిక తాసీల్దారు విముఖత్వం ప్రదర్శిస్తున్నారు.

దొండపాడులో హరిజనులకు ఇండ్లకొరత

దొండపాడు గ్రామంలో 40 కుటుంబాలవారు ఇళ్లస్థలం యిప్పించమని ఏడాదినుంచి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇటీవల 6-7 మాసాల క్రితం తాసీల్దారువచ్చి విచారణ జరపటం మినహా చేసిందేమీలేదు. గోవిందాపురం హరిజనులుకూడా ఇండ్లస్థలాలు ఇప్పించాల్సిందని ఆర్నెల్ల క్రితం ఉద్యోగులకు దరఖాస్తు లు పెట్టుకున్నారు. ఇంతవరకు వీరిమొర ఆలకించినవారులేరు. (వి. ని.)

కావలిలో ఓటర్ల జాబితా

ఎన్నికల తాశీల్దారు అన్యాయం

కావలి, సెప్టెంబరు 19

నెల్లూరు జిల్లా కావలి మేజరు పంచాయితీకి యింకా ఎన్నికలు జరుగలేదు. తేదీలుకూడా ప్రకటించబడలేదు. ఓటర్ల జాబితా తయారీలో చాలా అన్యాయం జరిగిందని ఆ విషయమై బోర్డు మాజీ అధ్యక్షులైన శ్రీ డాక్టరు పి. వీరరాఘవులుగారు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని, దాని మీదట డిపార్టుమెంటల్ ఎంక్వైరీ జరుగుతున్నదని తెలుస్తున్నది.

ఇప్పుడున్న ఓటర్ల జాబితా అంగాక వివిధ వార్డుల్లో మరికొన్ని పేర్లు చేర్చబడ్డట్లు తెలుస్తూంది. మాజీ అధ్యక్షులైన శ్రీ పి. వీరరాఘవులుగారు ఎలెక్షన్ తహశీల్దారును అడగ్గా, ఒక 4 వ వార్డులోనే 150 పేర్లు ఓటర్లుగా నమోదయినట్లు రికార్డు దాఖలా చూపారట. విచారించగా నూటికి 90 మంది యీ వూరివారు కారు. పాత నూరి పేర్లు చేర్చబడియున్నాయి. ఆగష్టు రెండో తేదీన అర్జీలు దాఖలైనట్లు, ఆరోజే నోటీసు బోర్డు మీద వేయబడినట్లు, ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఆ గష్టు 8వ తేదీన జాబితాను ఆమోదించినట్లు రికార్డు దాఖలా కనబడుతున్నది. విచారించగా అసలు నోటీసు బోర్డుమీదనే పెట్టలేదని తెలుస్తూంది. అర్జీలు బోర్డుకి చేయబడినట్లుగూడా సందేహింగా తెలుస్తున్నది.

ఖమ్మంలో రౌడీచర్యలు

పోలీసు ఉద్యోగుల పక్షపాతం

ఖమ్మం, సెప్టెంబరు 12

ఖమ్మం పట్టణంలోని కాంతి నగరులో రౌడీచర్యలకు అలవాటు పడిన కొందరు ఈ నెల 9వ తేదీరాత్రి కమాల నారాయణ, సంగెపు జానయ్య, పుట్ట ఆరవయ్య, మిట్టకలు చంద్రయ్యగార్ల ఇండ్లపై దాడిచేశారు. ఇండ్లలో జొరబడి స్త్రీలు, పిల్లలు అనే విచక్షణ లేకుండా చేతికందినవారినల్లా తీవ్రంగా కొట్టారు.

ఆరాత్రి దెబ్బలు తిన్నవారు పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేసుకోగా ఉద్యోగులు మర్నాడు రమ్మన్నారు. మర్నాడు వెళ్ళగా అక్కడ కూడా ఈ రౌడీలు ప్రత్యక్షమై బెదరించారు. పగలంతా కూర్చున్నా పోలీసు సబిన్‌స్పెక్టరు స్టేషనుకు వచ్చి విచారించిన పాపాన పోలేదు.

అఖిలాంధ్ర గీతకార్మిక మహాసభ

ఖమ్మం, సెప్టెంబరు 11

అఖిలాంధ్ర గీతకార్మిక మహాసభ అక్టోబరు ఆఖరు వారంలో జరుగవచ్చునని ఆహ్వాన సంఘం తెలియబరుస్తోంది.

సూయజ్ సమస్యపై సామ్రాజ్యవాదులను హెచ్చరించాలి

నెహ్రూ ప్రధానికి తంతి

విజయవాడ, సెప్టెంబరు15

సూయజ్ సమస్యపై ఈజిప్ట్‌మీద బలప్రయోగంజరిగితే భారతప్రభుత్వం సహించబోదని సామ్రాజ్య వాదులను హెచ్చరించాలంటూ కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కమ్యూనిస్టు కమిటీ ప్రధాని నెహ్రూకు ఒకతంతి పంపించింది.

సూయజ్ సమస్యపై ఈ జిప్ట్ సర్వం సహాధికారానికి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ, ఈజిప్ట్‌పై దురాక్రమణ చర్యకు పూనుకుంటున్న సామ్రాజ్యవాదుల పన్నాగాలను యీ కమిటీ ఖండించింది.

ధాన్యం ధరలు విపరీతంగా పెరిగి, పేదప్రజలు అనేక యిడుములు పడుతున్నందువల్ల వెంటనే చౌకడిపోలు తెరచి, సరసమైన ధరకు బియ్యం అందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యీ కమిటీవారు ఒక తీర్మానం చేశారు.

ఆహార సమస్య తీవ్రతను గమనించకుండా, చౌకడిపోలు ఏర్పరచడంలో తాత్సారం చేస్తున్న ప్రభుత్వ చర్యను నిరసించారు. ఊరూరా చౌకడిపోల కోసం ఆందోళన సాగించవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

బెల్లంపల్లి

ఆదిలాబాదుజిల్లా బెల్లంపల్లిలో విశ్వకర్మ శిల్పి పారిశ్రామిక సంఘం స్థాపించబడింది. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. కాంతం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. లింగయ్య, టి. మహాదేవుగార్లను అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

హైద్రాబాదు వ్యవసాయ శాఖ నిర్లక్ష్య ధోరణి

వైరా, పాలేరు ప్రాజెక్టు రైతుల ఆందోళన

వైరా, సెప్టెంబరు 14

ఖమ్మంజిల్లా వ్యవసాయ శాఖవారి కేంద్రగోదాములలోగాని, మధిర, వైరా, నేలకొండపల్లి, పాలడుగు, సత్తుపల్లి మొదలగు గోదాములలోగాని ప్యాడీమిక్చరు, అమోనియా మొదలగు ఎరువులులేవు. ఇటీవల జిల్లా రైతుసంఘం, వైరాపట్టణ కమ్యూనిస్టు కమిటీ మొదలగు ప్రజాసంఘాలు ముఖ్యమంత్రికి, వ్యవసాయ శాఖా మంత్రికి, వ్యవసాయ శాఖాధికారులకు టెలిగ్రాంలు పంపాయి.

దుంపతెగులు చల్లతెగులు మొదలగు రోగాలు తగిలి వరిపైరు పాడైపోవుచున్నది. జపానువరి సాగుకు మంచి బలం అవసరమవటంవల్ల మరీ ఇబ్బందిగానుంది. ప్రభుత్వం వెంటనే వైరా, పాలేరు ప్రాజెక్టు రైతులకు ఎరువులు సప్లయి చేయించకపోతే పంటలు దెబ్బతినగలవు.

ంంంంంం

పంచాయితీబోర్డు అధ్యక్షుల ఎన్నికలు

నెల్లూరు, సెప్టెంబరు 14

నెల్లూరు తాలూకా చెముడుగుంట పంచాయితీ అధ్యక్షులుగా శ్రీ వడినిన్నల కృష్ణారెడ్డిగారు, మహిళా సభ్యురాలుగా శ్రీమతి వేదవల్లి వజ్రాలమ్మగారు, ముత్తుకూరు బోర్డు అధ్యక్షులుగా కమ్యూనిస్టు పార్టీ అభిమాని శ్రీ కాటుటూరు సీతారామిరెడ్డి గారు, మహిళాసభ్యురాలుగా శ్రీమతి కాటుటూరు క్రీశమ్మగారు ఎన్నికయారు.

గుడివాడ తాలూకా తమిరిశపంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ బొప్పన రామమోహనరావుగారు, మహిళా సభ్యురాలుగా శ్రీమతి గూడపాటి రత్తమ్మగారు ఎన్నికయ్యారు.

వెంట్రప్రగడ పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ పుసులూరి బుల్లెయ్యగారు, మహిళా సభ్యురాలుగా శ్రీమతి పాలడుగు మహాలక్ష్మమ్మగారు ఎన్నుకోబడ్డారు.

నూజివీడు తాలూకా గమనక్కపేట పంచాయితీబోర్డుకు మహిళా సభ్యురాలుగా శ్రీమతి లింగాల పద్మావతిగారిని ఎన్నుకున్నారు.

గుంటూరుతాలూకా మేకూరుపంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ నైరు గోయిన వినాయకయ్యగారు, మహిళా సభ్యురాలుగా శ్రీమతి మాతింగి హేమలతమ్మగారు ఎన్నుకోబడ్డారు.

గుత్తితాలూకా ఖాదరుపేట మేజరు పంచాయితీబోర్డు అధ్యక్షులుగా శ్రీ పులికంటి హనుమరెడ్డిగారు ఎన్నికయారు.

విజయవాడలో బాస్కెట్ బాల్ శిక్షణా శిబిరం

విజయవాడ, సెప్టెంబరు 16

ఆంధ్రా స్టేట్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ వారి యాజమాన్యాన అక్టోబరు 2 వ తేదీనుండి 16 వరకు విజయవాడలో శిక్షణా శిబిరం యేర్పాటు చేసి బాస్కెట్ బాల్ ఆట తరిఫీదు యిస్తారు. హైస్కూళ్లు, కాలేజీల తరఫున విద్యార్థులుగాని, తదితరులుగాని యీ నెల 25 వ తేదీలోపున దరఖాస్తులు పంపుకోవాలి. మొత్తం ఒక్కొక్కరికి రు 70 లు ఖర్చులు అవుతాయి. ఉత్తరప్రత్యుత్తరాలు పి. కేశవపాల్; గౌరవ కార్యదర్శి (కేరాఫ్) ఎ. ఓ. టి. ఐ. కాలేజి; విజయవాడ అని వ్రాయాలి.

లేఖలు

అనంతపురంలో బోర్డు టీచర్ల యిక్కట్లు

2 నెలలుగా జీతాలు లేవట:

మహాశయా!

అనంతపురం జిల్లాబోర్డు యాజమాన్యాన పనిచేయుచున్న 30 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు జూలై, ఆగష్టు నెలల జీతాలు సెప్టెంబరు 10 వ తేదీవరకు రాలేదు. అధికారులను విచారించగా ఈ నెల అంత్యము వరకు వచ్చే సూచనలు లేవని తెలుపుచున్నారు.

ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులంతా యించుమించు పట్టణములలో నివసించువారే. నిత్యజీవిత నిర్వహణకై మజ్జిగతో సహా అన్నీ కొనుక్కోవలసినదే. ఆకాశాన్నంటిన ఆహారపు ధరల మధ్య నలిగిపోతూ, అప్పులు పుట్టక యింటి అద్దెలు చెల్లింపక తీక నానా యాతనలు పడుచున్నారు.

ఈలాంటి పరిస్థితిలో జిల్లాబోర్డువారు, యిచ్చే స్వల్ప జీతాలైనా సకాలంలో యివ్వడం అవసరం. బకాయిపడిన రెండు నెలల జీతం ఒకేసారి యిస్తే ఉపాధ్యాయులను ఆర్థిక యిబ్బందులనుండి తప్పించినవారౌతారు.

ఆర్. హనుమంతప్ప,
అనంతపురం.

విద్యార్థుల సరాసరి హాజరు తగ్గించాలి

ఉపాధ్యాయుల విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 13

విద్యార్థుల సరాసరి హాజరును 25 నుంచి 20 కి తగ్గించవలసిందని కోరుతూ కడపజిల్లాలోని 72 ఉపాధ్యాయ సంఘ కేంద్రాలనుంచి 8 వేల మంది ప్రాథమికోపాధ్యాయులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి, డైరెక్టరుకూ మెమొరాండం పంపించారు.

ఉయ్యూరు

ఉయ్యూరు (కృష్ణా)లో 3 వ సెంటరు ఉపాధ్యాయులు ఈ నెల 1 వ తేదీన [illegible] సీనియర్ అధ్యక్షతన సమావేశమయి విద్యార్థుల సరాసరి హాజరు తగ్గించాలనీ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం సూచించిన స్కేళ్ళప్రకారం జీతాలివ్వాలనీ తీర్మానించారు.

ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్, కర్నూలు

ప్రకటన

25-9-1956 లోగా గాని అంతకు ముందుగాగాని చేరునట్లు, యీ క్రింది అర్హతలు కలిగి అనుభవమున్న తెలుగు కంపోజిటర్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: లోయర్ మరియు అప్పర్ తెలుగు కేసులు ఒకేసెట్ నుండి బాగా చేయగలిగిన తెలుగు కంపోజిటర్లయివుండాలి. [illegible] సహా గంటకు సుమారు 800 కేరక్టర్లయున్న సెట్టింగ్ స్పీడు వుండాలి.

వయస్సు:- 1-10-1956 నాటికి 30 సం॥ లుండాలి.

జీతపుస్కేలు:- నెలకి మామూలు అలవెన్సులుగాక రు 40-2-60-3-75.

ట్రయిల్ పరీక్షలకు పిలువబడినవారి స్వంత ఖర్చుపై కర్నూలుకు రావలయును.

సూపరింటెండెంటు.


ఆ ఏనుగుజ్జి తలమీద చర్మవ్యాధి లేకచేయుదుమను జామ్-బక్‌తో నివారించండి

Zam-Buk

[illegible]

మరో 31 పరిశ్రమలపై కేంద్రం కంట్రోలు

లోక్ సభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 13

అఖిల భారత ప్రాముఖ్యతగల మరో 31 పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వ కంట్రోలుక్రిందకు తీసుకోడానికి అధికారం యిచ్చే బిల్లును ఇటీవల ముగిసిన లోక్‌సభ సమావేశాలలో ఆఖరిరోజున ప్రవేశపెట్టారు.

భారతప్రభుత్వ పారిశ్రామిక విధానానికి అనుగుణ్యంగా ఈ పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే వీటిపై కంట్రోలును కేంద్ర ప్రభుత్వం తీసుకొంటోంది.

బిల్లును భారీపరిశ్రమల మంత్రి శ్రీ యమ్. యమ్. షా ప్రవేశపెట్టారు.

ఈ 31 పరిశ్రమల్లో ఈ క్రిందివి వున్నాయి :

ఇనుముతో కూడిన లోహాలు, ప్రత్యేకపుఉక్కు, లిఫ్టులు, టెలివిజన్ సెట్స్, టెలిప్రింటర్లు, ఎలక్ట్రిక్ ఫర్నేసులు, ఎక్స్‌రే సామగ్రి, మట్టి త్రవ్వకం యంత్రాలు, రోడ్డు రోలర్లు, మైక్రోస్కోపులు, లెక్కలు గుణించే యంత్రాలు, రిఫ్రిజిరేటర్లు, శస్త్రవైద్యానికి సంబంధించిన పనిముట్లు, స్టార్చ్, పెయింట్స్, వార్నిషులు, ఎరువులు, కృత్రిమ రబ్బరు, తుపాకి మందుగుండు, ఫొటోగ్రాఫిక్ ముడి ఫిలిం, అగ్గిపెట్టెలు, సిగరెట్లు వగైరా.

భారత దేశంలో హిందీ స్థానం

పరస్పర సంబంధాల స్థాపనకేనని శ్రీ సుందర్‌లాల్

ఎర్నాకులం, సెప్టెంబరు 14

వివిధరాష్ట్రాలమధ్య వ్యవహారాల కోసమూ, కేంద్ర వ్యవహారాల కోసమూ ఒకభాష వుండడం అవసరమనీ, అది హిందీ కావడం వుచితమనీ నిన్నిక్కడ పత్రికావిలేఖరుల సభలో అఖిలభారత శాంతి సంఘ ఉపాధ్యక్షుడు పండిత సుందరలాల్ అన్నారు. పరస్పర సంబంధాలు పెట్టుకొనేటందుకై ఉపయోగపడవలసిన భాష కనుక.. ఇతరభాషలవారిని ఇబ్బంది పెట్టకుండేటట్లుగా అది చాలపరిమితంగా వుండాలన్నారు.

హైద్రాబాద్ అసెంబ్లీ ఆఖరి సమావేశం

అక్టోబరు 8 న ప్రారంభం

హైద్రాబాద్, సెప్టెంబరు 15

హైద్రాబాద్ శాసనసభ అక్టోబరు 8వ తేదీన ప్రారంభమవుతుంది. నవంబరు ఒకటవతేదీన హైద్రాబాద్ రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడనున్న దృష్ట్యా హైద్రాబాద్ శాసనసభ ఆఖరి సమావేశం ఇదే.

oooooo

విజయనగరం, సెప్టెంబరు 15

ఆంధ్ర సోషలిస్టు నాయకులు శ్రీ పి. వి. జి. రాజాగారిని బీహార్ సత్యాగ్రహంలో అరెస్టుచేసినందుకు అసమ్మతిగా నిన్న విజయనగరంలో హార్తాళ్ జరిగింది.

సబ్ ఏజెంట్లు కావాలి

ఆంధ్ర, హైదరాబాదు అంతటా ప్రఖ్యాత అత్యంతాధునికమయిన (Rheinmetall) వెస్టుజర్మనీ టైపురైటర్లు, కాలిక్యులేటింగ్ మెషినులు, ఇన్‌వాయిసింగ్ మెషినులు వగైరాల విక్రయించుటకు, వివిధ కేంద్రాలలో సబ్ ఏజెంట్లు ఆకర్షణీయమైన షరతులపై కావాలి. షోరూమ్, సర్వీసింగు యేర్పాటులపై పెట్టుబడి పెట్టగలవారే దరఖాస్తులు బ్యాంకు రిఫరెన్సులతో పంపకోరుచున్నాము.

ఆంధ్ర, హైదరాబాదులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు :

ఫోన్ నెం. 61 సంపీ అండ్ సన్స్,

6, మాసాబ్ ట్యాంక్, హైద్రాబాద్.

భారత్ క్రాస్‌వర్డ్సు

205 వ వారం అడ్జుడికేషన్ రిజల్టు : 12212221112112

అడ్జుడికేటర్ల కమిటీ (1) శ్రీ యస్. నరసింహన్. బి. కాం. [illegible], (2) శ్రీ జి. వి. ముత్తు, సుందరపాండ్యం, (3) శ్రీ కె. వి. మీనన్, ఏజెంటు, [illegible] కొచిన్, (4) శ్రీ యస్. యస్. యస్. యమ్. సుందరరంజనన్, (5) శ్రీ డి. కృష్ణమూర్తిరావు, [illegible], మద్రాసు. 3

208 వ వారం బహుమతుల పంపకం : 1 వది. 8 గురికి రు 625/- చొ. 2 వది. 252 మందికి రు 2/-6 చొ. 3 వది 2048 మందికి 0-12-0 చొ. 4 వది 6933 మందికి 0-6-0 చొ.

ఈ వారపు బంపర్!

రు. 1,21,000 మద్రాస్ ముగింపు 22-9-56

ప్రతిచోట కలెక్టర్లు, డిపో ఏజెంట్లు కావలెను.

భారత్ క్రాస్‌వర్డ్సు (ప్రైవేట్) లిమిటెడ్, పి. బి. నెం. 2426 మద్రాస్-2

ఈజిప్టుపై సాయుధచర్యను చైనా ప్రతిఘటిస్తుంది

చైనా కమ్యూనిస్టుపార్టీ మహాసభను ప్రారంభిస్తూ మావోసేటుంగ్ హెచ్చరిక

పెకింగ్, సెప్టెంబరు 15

ఈజిప్టుకి వ్యతిరేకంగా సాయుధ చర్యలకు పూనుకునే ప్రయత్నాలను చైనా ఖచ్చితంగా ప్రతిఘటిస్తుందని చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు మావో సేటుంగ్ నేడు కమ్యూనిస్టుపార్టీ మహాసభలో వక్కాణించారు.

చైనా కమ్యూనిస్టుపార్టీ ఎనిమిదవ మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది. చైనా ప్రజారిపబ్లిక్ అవతరణ తర్వాత జరుగుతున్న ప్రథమ మహాసభ ఇదే.

చైనా కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం నేడు కోటి ఏడులక్షలు దాటుతోంది. వీరి తరఫున 1022 మంది ప్రతినిధులు మహాసభకు హాజరవుతున్నారు.

నేడు మహాసభను కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావోసేటుంగ్ ప్రారంభించారు. సూయజ్ కాలువను జాతీయం చేయడాన్ని చైనా పూర్తిగా బలపరుస్తుందని, ఈజిప్టు సర్వాధికారాన్ని కాపాడ్డానికి చైనా ప్రజల అండదండలుంటాయని ఆయన తన ప్రసంగంలో చెప్పారు. ఈజిప్టుకివ్యతిరేకంగా సాయుధచర్యకి పూనుకోవాలనే ప్రయత్నాలను చైనా ప్రతిఘటిస్తుందన్నారు.

“ఉద్రిక్తతను రెచ్చగొట్టి, యుద్ధానికి సన్నాహాలు చెయ్యాలనే సామ్రాజ్యవాదుల పథకాలను మనం పూర్తిగా విఫలం చెయ్యాలి” అని మావో అన్నారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో జాతీయవిముక్తి ఉద్యమాలను చైనా అన్నివిధాలా బలపరుస్తుందని ఆయన ప్రకటించారు.

సూయజ్ సమస్యపై బలప్రయోగం

పాక్ ప్రభుత్వ విముఖత

కరాచీ, సెప్టెంబరు 15

సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని మాత్రమే పాకిస్తాన్ వాంఛిస్తున్నదనీ, బలప్రయోగంద్వారా ఆ సమస్య పరిష్కరించటంకోసం జరిపే ఏ ప్రయత్నంలోను తాము పాల్గొనబోమనీ పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయాధికారి ఒకరు నేడిక్కడ పత్రికా విలేఖరులతో వివరించారు.

సంప్రతింపుల సమితిని ఏర్పరచేందుకు ఈజిప్టు అధ్యక్షులు నాజర్ జరుపబోతున్న సమావేశంలో అత్యధిక ఆహ్వానిత దేశాలు కనుక పాల్గొంటానికి సమ్మతిస్తే, పాకిస్తాన్ కూడా ఆ సమావేశంలో పాల్గొంటుందని ఆయన స్పష్టీకరించారు.

సూయజ్ కాలువ వాడకందార్ల సంఘాన్ని ఏర్పాటు చేసే విషయమై చర్చించేందుకు లండన్‌లో జరగబోతున్న సమావేశంలో పాకిస్తాన్ పాల్గొంటుందా అని విలేఖరులు ప్రశ్నించగా, ఆయన ఇలా సమాధాన మిచ్చారు.

“లండన్ సమావేశంలో పాకిస్తాన్ విధిగా పాల్గొని తీరాలని ఎక్కడా లేదు. సూయజ్ సమస్యను సంప్రతింపుల ద్వారాను, శాంతియుతంగాను పరిష్కరించాలనే మొదటి నుంచీ పాకిస్తాన్ కోరుతోంది. ఏ పరిష్కారాన్ని కూడా బలవంతాన ఈజిప్టుపై రుద్దరాదనే పాకిస్తాన్ ఆది నుంచీ వాదిస్తోంది.

పశ్చిమ రాజ్యాలు ఏర్పాటుచేసే వాడకందార్ల సంఘం తన నౌకలను బలప్రయోగంద్వారా సూయజ్ కాలువలో నడపటానికి పూనుకొంటే, తీవ్రపరిణామాలు తప్పవు అని పాక్ ప్రభుత్వ ప్రతినిధి విశదీకరించారు.

లండన్ సమావేశంలో పాల్గొనవలసిందిగా పశ్చిమ రాజ్యాలు పంపిన ఆహ్వానాన్ని ఇంకా పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు.

పశ్చిమ రాజ్యాల పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు అందిన పిమ్మటనే, తన ప్రభుత్వం పశ్చిమ రాజ్యాలకు సమాధానం పంపిస్తుందని కూడా ఆయన వివరించారు.

ఆంథోనీ ఈడెన్‌కు కళ్ళెం పెట్టాలి

దక్షిణాఫ్రికా పత్రిక హెచ్చరిక

జోహాన్స్‌బర్గ్, సెప్టెంబరు 14

జోహాన్స్‌బర్గ్‌నుంచి ప్రచురితమవుతున్న నేషనలిస్టుపార్టీ దినపత్రిక “ట్రాన్స్‌వాలర్” ఈడెన్‌కు కళ్ళెం పెట్టకపోతే ఈజిప్టుతో పాటు నానాదేశాలను యుద్ధంలోకి లాగే ప్రమాదం వుందని హెచ్చరించింది.

నేషనలిస్టుపార్టీ దక్షిణాఫ్రికాలో అధికారంలో వున్న పార్టీ.

గుడ్‌హోప్ మార్గానికి, దక్షిణాఫ్రికాలోని రేవులకూ వున్న ప్రాముఖ్యం దృష్ట్యా బ్రిటన్, ఫ్రాన్సులు [illegible] దక్షిణాఫ్రికాను ప్రమాదంలోకి ఈడ్చేదని ఆ పత్రిక వ్రాసింది.

అధ్యక్షుడు నాజర్ ఇంతవరకూ సూయజ్ కాలువలో ఏ విధంగానూ ప్రయాణాలను నిషేధించక పోయినా, నిషేధించేలా చేయాలని బ్రిటన్, ఫ్రాన్సులు రెచ్చగొడుతున్నాయని ఆ పత్రిక వ్రాసింది.

“సూయజ్ వద్ద కాల్పులారంభిస్తే అక్కడితోనే ఆగుతాయనుకోడం పొరపాటూ, ప్రమాదమూను. ముఖ్యంగా అరబ్బుదేశాలు, బహుశా ముస్లిములుండే దేశాలన్నీ యుద్ధరంగంలోకి వస్తాయి. చివరకు రష్యా, కమ్యూనిస్టుదేశాలూ ప్రవేశించవచ్చు”

సూయజ్ తగాదా ప్రారంభమైన నాటినుంచీ ఇంతవరకూ 50 ఓడలు గుడ్‌హోప్ అగ్రం దాటి వెళ్ళాయి. అవి కేప్‌టౌన్‌లో లక్షా ముప్పయి వేల పౌనులు ఖర్చుచేశాయి.

లైంగిక విజ్ఞానాన్ని ప్రబోధించే చిత్రాలను ఇకనుండి వైద్య సంస్థలు, ఇతర ఆరోగ్య, సాంఘిక విద్యా సంస్థలద్వారానే ప్రదర్శించాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

బ్రిటిష - ఫ్రెంచి పైలట్లు నిర్గమించినా, కాలువలో యథావిధి నౌకాయానం

కైరో, సెప్టెంబరు 15

93 మంది విదేశీ పైలట్లు, 400 మంది విదేశీ ఉద్యోగులు పనులువదలిపెట్టి వెళ్ళిపోయినప్పటికీ, యథావిధిగా 41 నౌకలు నేడు సూయజ్ కాలువద్వారా ప్రయాణం చేశాయి. రోజూ సగటున కాలువగుండా ప్రయాణంచేసే నౌకల సంఖ్య ఇది.

నౌకల ప్రయాణాన్ని గమనించిన కాలువ అధికారులు మామూలుగా నావలను నడపవచ్చుననే విశ్వాసాన్ని వెలిబుచ్చారు. పాతకంపెనీ నౌకలు నడిపే పద్ధతిని సవరించి, మెరుగుపర్చవచ్చుననే అభిప్రాయాన్ని కూడా వారు వెల్లడించారు.

“నౌకలను చక్కగా నడపడానికి మా పైలట్లకు ప్రత్యేకంగా పాఠాలు చెబుతాం. ఇదివరలోకంటెగాక మా పైలట్లు మేలైన పద్ధతులను అవలంబిస్తారు” అని కాలువ మేనేజర్ మహమ్మద్ యూనుస్ తెలిపారు.

పాత ఉద్యోగులలో 7 మంది గ్రీక్, 26 మంది ఈజిప్షియన్ పైలట్లు నేడు పనిచేశారు. నిన్న శిక్షణ పూర్తిచేసిన 32 మంది ఈజిప్షియన్ పైలట్లు నేడు పనిలో దిగారు. కొత్తగా నియమించబడిన కొందరు విదేశీ పైలట్లుకూడా పనిలో ప్రవేశించారు. మరికొంతమంది ఈజిప్షియన్ పైలట్లు డచ్, జర్మన్ పైలట్లు శిక్షణ పూర్తిచేసిన వెంటనే పనిలో దిగుతారు. నేడు పనిలో ప్రవేశించినవారిలో 25 మంది రష్యన్ పైలట్లు వున్నట్లు చెబుతున్నారు.

ఇతర ఈజిప్షియన్ ఉద్యోగుల వలెనే పైలట్లుకూడా నిన్నరాత్రి మంచాలను, ఆహారాన్ని తీసుకుని తమ ఆఫీసులకు వెళ్ళారు. “మేము అత్యవసర పరిస్థితిలో పనిచేస్తున్నాం. మా దేశానికిగల మంచిపేరును నిలబెట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాం” అని ఒక పైలట్ అన్నాడు. అవసరమైతే రోజుకు 20 గంటలుకూడా పని చేయడానికి సిద్ధమన్నాడు.

కాలువ ఉన్నతోద్యోగి ట్రాఫిక్ [illegible] ఇలా అన్నారు: “50 నౌకలు వచ్చినా మేము వాటిని నడిపిస్తాం. ఇవాళ పరిస్థితిని చూచిన తర్వాత మాకు బాగా విశ్వాసం కుదిరింది.”

శిక్షణలోవున్న వారితోసహా ఇప్పుడు 80 మంది పైలట్లు సిద్ధంగా వున్నారని ఆయనచెప్పారు. ఇప్పటి [illegible]దులలో ఎలా నౌకలను నడిపిస్తారు అని అడగ్గా, ఆయన సిగరెట్టుపీల్చి పెద్ద పెట్టున నవ్వుతూ “అది మా రహస్యం” అని అన్నారు.

సూయజ్ ఉద్యోగులకు పాతకంపెనీ లంచాలు

వాషింగ్టన్, సెప్టెంబరు 15

సూయజ్ కాలువలో పనిపాటులు నిర్వహిస్తున్న ఈజిప్షియన్ నేతలకు సూయజ్ కాలువ పాతకంపెనీ లంచాలిచ్చి, వారిని పనులనుండి వైదొలగమని ప్రోత్సహిస్తున్నదని వివరిస్తూ అమెరికాలోని ఈజిప్టు రాయబార కార్యాలయంవారు నేడొక ప్రకటన చేశారు. సూయజ్ కాలువలో పనిచేస్తున్న నావికులకు, ఇతర సాంకేతిక నిపుణులకు ఒక్కొక్కరికి పదివేలు మొదలుకొని 20 వేల పౌనుల వరకు లంచాలిచ్చారని ఆ ప్రకటనలో వెల్లడించారు.

అంతేగాక, సూయజ్ కాలువ రవాణాను విచ్ఛిన్నం చేయుటంకోసం మామూలుకన్నా ఎక్కువ నౌకలను బ్రిటను యిప్పుడు పంపిస్తున్నదని కూడా ఆ ప్రకటనలో విశదం చేశారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడుగా క్రొత్తగా నియమించబడిన శ్రీ చింతామణి దేశముఖ్ దేశంలోవున్న విశ్వవిద్యాలయాలన్నింటినీ దర్శించడానికి పర్యటనా కార్యక్రమం వేసుకొన్నారు.

సంపాదకవర్గం:
మద్దుకూరిచంద్రశేఖరరావు(అధ్యక్షుడు)
కాట్రగడ్డ రాజగోపాలరావు
ఏటుకూరు బలరామమూర్తి
ఎడిటర్, ప్రింటర్ & పబ్లిషర్
కాట్రగడ్డ రాజగోపాలరావు
స్వతంత్రఆర్ట్ ప్రింటర్స్-విజయవాడ-2

ఈజిప్టు అధ్యక్షుని హెచ్చరిక

(1వ పేజీ తరువాయి)

ఆ రాయబారవర్గం కోరిందన్నారు.

“[illegible] మెంజీస్‌తో మాట్లాడాం. ఈజిప్టు యొక్క సర్వంసహాధికారాన్ని [illegible] ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పాలని ఎవరైనా ప్రయత్నిస్తే ఈజిప్టు ప్రభుత్వమేగాక, యావన్మంది ప్రజలూ ఆ ప్రయత్నాన్ని ప్రతిఘటిస్తారని మేము స్పష్టం చేశాం.

“సమిష్టి సామ్రాజ్యవాదం పేరిట చలామణీ అయ్యే ఎట్టి ఆక్రమణనూ ఈజిప్టు అంగీకరించబోదు.

“కాలువలో స్వేచ్ఛా యానం గురించి, కాలువనిర్వహణ, సుంకాలు, వినియోగదారులమధ్య విచక్షణ చూపకుండటం గురించి ఒప్పందానికి రావడానికి ఈజిప్టు సిద్ధంగావుంది. కాగా, కాలువద్వారా నౌకాయానాన్ని గురించి ఆందోళన వెలిబుచ్చిన దేశాలే కాలువ ఉద్యోగులలో తమ జాతీయులను పనులు వదలిపెట్టి తప్పించుకున్నాయి. ఆవిధంగా కాలువలో నౌకాయానాన్ని స్తంభింపచేయాలనుకున్నారు.

“ఈవిధంగా పైలట్లు సామూహికంగా నిష్క్రమించినందుకు బాధ్యత బ్రిటిష్, ఫ్రెంచి ప్రభుత్వాలదీ, అంతకంటె సెల్విన్ లాయిడ్‌ది అని నేను ఆరోపణ చేస్తున్నాను.

“సూయజ్ కంపెనీ వుద్యోగులు రాజీనామా పెట్టేట్లు చెయ్యాలని, ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరయిన జార్జెస్ పికాట్‌తో సెల్విన్ లాయిడ్ లాలూచీ ఏర్పాటు చేసుకున్నాడు. తద్వారా కాలువలో స్వేచ్ఛాయానాన్ని ఈజిప్టు కాపాడలేక పోయిందని ప్రపంచాన్ని నమ్మించదలచుకున్నారు”.

అంతర్జాతీయ బందిపోటు తనానికి శృంగభంగం

నిన్నటిదినం ఈజిప్టుకి విజయ దివసమని, అంతర్జాతీయ బందిపోటు తనానికి శృంగభంగమైన దినమని నాజర్ అన్నారు.

నిన్న సూయజ్‌లో 50 నౌకలు ప్రయాణంచేశాయి. ఏ ఒక్కరోజూ అన్ని నౌకలు కాలువలో ప్రయాణం చెయ్యలేదు.

“కాలువను ఉపయోగించే దేశాల మధ్య విచక్షత వుండకూడదని ఈడెన్ అన్నారు. మేమూ ఆ విషయాన్ని అంగీకరిస్తాం. సూయజ్ కాలువ జాతీయకరణను బ్రిటన్ అనుమతించదని, అలా చేయదమంటే, అరబ్ జాతీయవాదం విజయం పొందినట్లవుతుందని ఈడెన్ చెప్పారు. ఇది ఇజ్రాయిల్‌కు ప్రమాదకరమన్నారు. దీని అర్థం ఏమిటి? ఈడెన్ పడగొట్టదలుస్తున్నది నాజర్‌ని కాదు, అరబ్ జాతీయవాదాన్నే !

“ఈజిప్టుపై యుద్ధానికి ఏదేశమైనా సమకట్టితే, అది అరబ్ దేశాలన్నింటిపైనా కత్తిదూసినట్లే కాగలదు.

“48 గంటలలో ఈజిప్టుని ఓడించి పారవేయవచ్చునని పత్రికా వార్తలను నేను చూశాను. జనబలంఎంతో పాపంవాళ్ళకి తెలియదు.

“బలాన్ని బలంతో ఎదుర్కొంటాం. మన అభీష్టానికి వ్యతిరేకంగా ఈజిప్టులో కాలుపెట్టే ఏ విదేశీయుడూ ప్రాణాలతో తప్పించుకు పోలేడు. క్రమబద్ధమైన యుద్ధానికేగాక, గెరిల్లా యుద్ధాన్నికూడా మనం సాగిస్తాం. మన సర్వంసహాధికారాన్ని పరిరక్షించుకుంటాం” అని నాజర్ ఎలుగెత్తి చాటారు.

పశ్చిమ రాజ్యాల యూనియన్ సమావేశం

పారిస్‌కు బ్రిటిష విదేశాంగ మంత్రి పయనం

లండన్, సెప్టెంబరు 15

పశ్చిమయూరపియన్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నేడు పారిస్‌లో జరుగబోతున్నది. ఈ సమావేశంలో పాల్గొనే నిమిత్తం బ్రిటిష విదేశాంగ మంత్రి సెల్విన్ లాయిడ్ నేడు పారిస్‌కు పయనమై వెళ్లారు.

(యూరప్ ఖండంలోని 16 పశ్చిమరాజ్యాలు కలిసి యూరపియన్ యూనియన్‌గా ఏర్పడిన విషయం పాఠకులకు విదితమే.)

బ్రిటిష విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ ఈసందర్భంలో ఫ్రెంచి ప్రధాని మోలే, విదేశాంగమంత్రి పినేతో సూయజ్ సమస్యను గురించి కూడా చర్చిస్తారు.

కృష్ణమీనన్

(1 వ పేజీ తరువాయి)

నెలకొల్పటానికే మార్గాన్ని అనుసరించి పదవాలని నిర్ణయించుకున్నాం. మా దేశ వనరులన్నింటిని అభివృద్ధిచేయడానికి మేము పాటుపడతాం. మాకున్న వనరులు గణనీయమైనవే. అంతలో ముఖ్యంగా మాకున్న పెద్ద సంపత్తి మా నలభైకోట్ల ప్రజానీకం.

ఏదో నాయకత్వం వహించాలనే కాంక్ష భారత దేశానికిలేదు. 1947 లగాయతు ఏ ఒక పక్షంలోను చేరని దేశంగా భారతదేశం ఉంది. ఏ పక్షంలోను చేరకుండా ఉండడమంటె మా చుట్టూవున్న దేశాలతో స్నేహంగా ఉండలేమని కాదర్థం. ఇరుగు పొరుగు దేశాలతో స్నేహం మాకు మరీ ముఖ్యమైన విషయం. ఇరుగు పొరుగు దేశాలతో మేము అతి సన్నిహితంగా అనేక శతాబ్దాల నుంచి ఉంటూ ఉండటమే అందుకు కారణం. అన్ని దేశాల సమానత్వంపై ఆధారపడి ఉన్న సమాజంపట్ల భారత ప్రజలు గాఢ నమ్మకం కల్గి వున్నారు.

భారతదేశం ఎటు వీలైతే అటు తిప్పుకోడానికి అనువుగా వున్నదని, ఉభయప్రపంచాల మంచితనాన్ని ఆశిస్తున్నదని కొన్ని దేశాలు భావిస్తున్నాయి.

ఉభయ ప్రపంచాల మంచితనాన్ని ఎందుకు ఆశించకూడదో నాకర్థం కావడంలేదు.

అందరిని మంచి చేసుకోవాలనే తలంపు ఇతరదేశాలకెందుకు ఉండకూడదు? ఈ విధంగా ఆశించడానికి ఎంతో వాస్తవిక వైఖరి ఉండాలి. ఆవిధంగా ఉండాలంటె భయంతోగాని, దురభిప్రాయంతోగాని వాస్తవిక దృష్టిని వదలకుండా ఉండే ధీమా కావాలి.

ఐ. రా. స. లో భారతదేశ సభ్యత్వం ఏదో నామమాత్రంగాకాక యుద్ధ నివారణకు తన శాయశక్తులా పాటుపడాలని అది కృషిచేస్తోంది. ఈ అణుయుగంలోయుద్ధమంటె యావత్తు మానవసమాజం నాశనమవటమే. అందుచేత యుద్ధాన్ని అంతం చేయడానికి మార్గం యుద్ధాన్ని ఆపుచేయడమే.

“ఆసియా దేశాలు స్వేచ్ఛ పొందాయనీ, ఇక ఆఫ్రికా దేశాలు స్వేచ్ఛ పొందవలసి ఉందనీ శ్రీ కృష్ణమీనన్ అన్నారు. 42 దేశాల విద్యార్థులు ఢిల్లీ యూనివర్సిటీలో విద్య నభ్యసిస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. విద్యాభ్యాసం అటునుండి ఇటు, ఇటు నుండిఅటు కూడా సాగుతుండడం హర్షించదగ్గ విషయం. భారతీయ విద్యార్థులు కూడా అనేకమంది ఇతర దేశాల్లో విద్య నభ్యసిస్తున్నారనీ, ఈ పరస్పర సంబంధాలు ఆయా దేశాలన్నిటికి ఉపయోగపడతాయని ఆశించుతున్నట్లు శ్రీ మీనన్ అన్నారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ

(1 వ పేజీ తరువాయి)

గానికూడా చైనా వెనదీయబోదు.

ఆసియా, ఆఫ్రికా ఖండాలలోగల తమ కీలకస్థావరాలను ఆసరాగా చేసుకొని, సామ్రాజ్యవాదులు యుద్ధాలకు ఆయత్తమై, యుద్ధాలను ప్రారంభించాలని చూస్తున్నారు.

అయితే ఆసియా, ఆఫ్రికాదేశాలు ఈనాడు శాంతియుత సహజీవనాన్ని ఎలుగెత్తిచాటుతూ, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నాయి. వలసవిధానానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం యిప్పుడు లాటిన్ అమెరికా దేశాలలోకికూడా వ్యాపిస్తోంది.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ 20 వ మహాసభ ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆ నివేదికలో యిలా పేర్కొన్నారు :

సోవియట్ పార్టీ 20 వ మహాసభ ప్రపంచ ప్రాధాన్యంగల అతి ప్రధానమైన రాజకీయ ఘటన. సోవియట్ పార్టీలో మహాప్రమాదకరంగా తయారైన వ్యక్తిపూజను ఆ మహాసభ తీవ్రంగా నిరసించిందని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నివేదికలో స్పష్టం చేశారు.

సావంతవాడి, సెప్టెంబరు 15

భారత - గోవా సరిహద్దులలో కాప్లాన్ అనే ఒక పోర్చుగీసు మిలిటరీ ఉద్యోగి నేడు భారత పోలీసులకు లొంగిపోయాడు. ఈ విధంగా లొంగి పోయిన ఉద్యోగులలో ఇతడు నాల్గవ వాడు.

పశ్చిమరాజ్యాల పథకం శాంతికి ప్రమాదకరం

యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్య

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 15

సూయజ్ కాలువ వినియోగదారుల సంఘాన్ని ఏర్పాటు చేయాలనే బ్రిటిష ప్రభుత్వ పథకం సంక్షోభాన్ని పెంచుతుందని యుగోస్లావియా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు వ్యాఖ్యానించారు.

నెహ్రూ, కృష్ణమీనన్లతో ఫ్రెంచి రాయబారి భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15

న్యూఢిల్లీలోని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి నేడు ప్రధాని నెహ్రూను, శ్రీ వి. కె. కృష్ణమీనన్‌గార్లను విదేశాంగ కార్యాలయంలో కలుసుకున్నారు.

సిరియా, జోర్డాన్ల సైన్య సన్నాహం

ఇజ్రాయల్ హద్దుల రక్షణకై సంసిద్ధత

బీరుట్, సెప్టెంబరు 15

సిరియా సైన్యాలలోనూ, జోర్డాన్ అరబ్ సైన్యాలలోనూ సెలవులు రద్దుచేయబడినాయి. ఇజ్రాయిల్ సరిహద్దు అన్నింటా బందోబస్తు పట్టిష్టం చేయబడింది.

గురువారంనాడు ఇజ్రాయిల్ దళాలు జోర్డాన్ సరిహద్దులోని చౌకీలపై దాడిచేసి రెండు చౌకీలను నాశనంచేశాయి. ఈ దాడిలో జోర్డాన్ సైనికులు పదిమంది మరణించారు. పలువురు గాయపడ్డారు.

ఈ ఘటన జరిగాక అమ్మాన్‌లో వున్న ఈజిప్ట్, లెబనాన్ రాయబార కార్యాలయ ప్రతినిధులు జోర్డాన్ విదేశాంగ కార్యాలయానికి వెళ్ళారనీ, ప్రస్తుతం సూయజ్‌లో ఎంతో తీవ్ర పరిస్థితులున్నా, జోర్డాన్‌మీద ఎవరన్నా దాడిచేస్తే తాము జోర్డాన్‌కు సహాయం వస్తామనీ చెప్పినట్లు తెలుస్తోంది.

ఇరాక్‌లోని హబ్బానియాలో ఇరాక్ రాజు ఫైసల్, జోర్డాన్‌రాజు హుస్సేను నేటి రాత్రి పొద్దుపోయేవరకూ చర్చిస్తూనే వున్నారు. ఆసమావేశంలో ఇరాక్ ప్రధాని నూరీసయీద్ కూడాపాల్గొన్నారు. తర్వాత ఆయన బాగ్దాద్‌వచ్చి మంత్రి వర్గాన్ని సమావేశ పరిచారు. ఇజ్రాయిల్ దాడిచేస్తే జోర్డానుకు ఇరాక్ సైనిక సహాయం చేస్తుందని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

సైప్రస్‌పై సర్వాధికారాలు

బ్రిటనుకే ఉండడం యిప్పుడు అత్యవసరమట

లండన్, సెప్టెంబరు 15

సైప్రస్‌లో బ్రిటిష్ ప్రభుత్వ విధానంపై నేడు బ్రిటిష్ కామన్సు సభలో ఓటింగు జరిగింది. ప్రభుత్వ విధానానికి అనుకూలంగా 308 ఓట్లు, వ్యతిరేకంగా 248 ఓట్లు వచ్చాయి.

ఈ చర్చ సందర్భంలో బ్రిటిష్ వలస వ్యవహారాల మంత్రి అలన్ లెన్నాక్స్‌బాయ్డు మాట్లాడుతూ, ప్రపంచచరిత్రలో ఇప్పటి ఘట్టంలో సైప్రస్ దీవిపై సార్వభౌమాధికారాలు బ్రిటనుకే ఉండటం అత్యావశ్యకమని అన్నారు.

మైనర్ ఇరిగేషన్ పనులకు మరమ్మత్తులు

పశ్చిమగోదావరికి రు 60 వేలు మంజూరు

కర్నూలు, సెప్టెంబరు 15

అధిక వర్షాలవల్ల జూలై, ఆగస్టు నెలల్లో పశ్చిమగోదావరిజిల్లాలో దెబ్బతిన్న మైనర్ ఇరిగేషన్ పనులను మరమ్మతుచేయడానికి ఆంధ్రప్రభుత్వం 60వేల రూపాయలు మంజూరు చేసింది.

oooooo

నాగజాతి కల్లోలంవలన నష్టపడిన వారికి అస్సాం ప్రభుత్వం గత నెలాఖరుకు [illegible] లక్షల రూపాయలను యిచ్చింది.

ఈనెల 21 విడుదల

ఈదిగువ కేంద్రాలలో

మ్యాటనీతో ప్రారంభం

మారుతి విజయవాడ
శ్రీ లక్ష్మి గుంటూరు
అశోక్ రాజమండ్రి
సత్యనారాయణ తెనాలి

ఇది ఒకపట్టణంలో ఒకపల్లెటూరిమనిషి, [illegible] ఒకరాత్రి [illegible], సమాజంలో గొప్పవారని చెప్పుకునే కుటుంబంలో జరుగుతున్న మోసం, దగా, నేరాలతో ప్రతిఘటించిన పోరాటం [illegible] చిత్రం.



ఆర్. కె. ఫిలింస్‌వారి

జాగ్ తే రహో

రాజకపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, స్మృతిబిస్వాస్, సులోచనాచటర్జీ, మోతీలాల్ నిమో, పహాదిసన్యాల్.

సంగీతం:
సలీల్ చౌదరి

దైరక్షన్:
శంభుమిత్రా, అమిత్‌మైత్రా

నవయుగ రిలీజ్